నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


ఆదివారం 25, మే 2025 | 16 పేజీలు




## నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేయాలి

కలెక్టర్ ఎం హనుమంతరావు

9వ పేజీలో..



# హుజూర్‌నగర్‌ను అభివృద్ధిలో.. ఆదర్శంగా నిలుపుతాం

2లో..

హుజూర్‌నగర్‌టౌన్ మే 24 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా తీర్చిదిద్ది సాటిలేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర భారీ నీటి పారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామిగట్టు వద్ద నిర్మిస్తున్న 2, 160 ఇండ్ల అభివృద్ధి పనులు, అలాగే రూ.30 కోట్లతో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, రూ.6 కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణం, రూ. 8 కోట్లతో నిర్మించే ఆర్ అండ్‌బి అతిథిగృహంతోపాటు హుజూర్‌నగర్ ఔటర్ రింగ్‌రోడ్డు, రూ.4.05 కోట్లతో నిర్మించే డిగ్రీ కళాశాల అదనపు తరగతులభవనం,రూ. 8.05 కోట్లతో జూనియర్ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులను ఆర్ అండ్‌బి, హౌజింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

జూన్ చివరి నాటికి 2,160 ఇండ్లు పూర్తి చేయాలి

అడ్వాన్స్ టెక్నాలజీ ఐటిఐ కళాశాలతో నిరుద్యోగులకు ఉపాధి కోసం శిక్షణ

రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యత లేకుంటే చర్యలు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





# పుస్తకాలతో.. కుస్తీ..!

2లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. డిగ్రీ పరీక్షలు కూడా పూర్తయ్యాయి. విద్యార్థులంతా ప్రవేశ పరీక్షల పై దృష్టి సారించారు. పరీక్షలకు సిద్ధమవు తున్నారు. వివిధ రకాల పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలు చేసుకుని ప్రిపేర్ అవుతున్నారు. ఉన్నత విద్యకు సంబంధించి కోర్సుల్లో చేరేందుకు పూర్తి సమయాన్ని కేటాయిస్తూ పరీక్షలకు సిద్ధమవుతు న్నారు. ఎడ్సెట్, లా సెట్, ఐసెట్, జి ఈ సెట్, పీఈసెట్ లకు దరఖాస్తులు చేసుకొని సీట్లు సాధించేందుకు ప్రవేశ పరీక్షలు రాసేందుకు సమాయత్త మవుతున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు షెడ్యూల్ ప్రకటించారు. ప్రవేశ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించారు. దీంతో ఉన్నత విద్యకు సంబంధించి కోర్సుల్లో చేరేందుకు ప్రణాళిక బద్ధంగా ప్రవేశ పరీక్షలకు చదువుతున్నారు.

ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు

సీట్లు సాధించే లక్ష్యంగా ప్రిపరేషన్

కొనసాగుతున్న ఇంటర్, డిగ్రీ అడ్మిషన్లు

బిఎడ్ కోర్సులో చేరేందుకు గాను ప్రవేశ పరీక్ష జూన్ 1న జరుగుతుంది. లా సెట్ కోర్సులో చేరేందుకుగాను ప్రవేశ పరీక్ష జూన్ 6న నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు షెడ్యూలు ప్రకటించారు. ఐసెట్ కు సంబంధించి కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్షలు జూన్ 6 నుంచి 9 వరకు జరుగుతాయి. పీజీ ఈసెట్ కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్ష జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహిస్తారు. పీ ఈసెట్ కోర్సుల్లో చేరేందుకుగాను ప్రవేశ పరీక్షలు జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహిస్తారు. పరీక్షల తేదీలు దగ్గర పడుతుండడంతో విద్యార్థులు ఎక్కువ సమయాన్ని వెచ్చించి చదువుకుంటున్నారు. బిఎడ్, ఎల్ఎల్బి, ఎల్ ఎల్ ఎం, ఎంబీఏ, ఎంసీఏ, ఎంటెక్, ఎం ఫార్మసీ, డిపిఎడ్, బిపిఎడ్ తదితర



# మూడు నెలల బియ్యం ఒకేసారి

2లో..

ప్రభాతవార్త – భువనగిరి

రాబోయే మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటా రేషన్ షాపులకు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లా అధికార యంత్రంగా ప్రత్యేక దృష్టి సారించి రాబోయే జూన్, జులై, ఆగస్టు మాసాలకు సంబంధివంచిన బియ్యం కోటాలను పంపిణీ చేయాలంటూ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సివిల్ సప్లై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రాబోయే మూడు మాసాలకు సరిపోయే సన్నబియ్యం నిల్వలు లేకపోవడంతో జనగాం, వరంగల్, నల్లగొండ

స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

నేటి నుంచి రేషన్ షాపులకు దిగుమతి కానున్న రేషన్ బియ్యం

బియ్యం నిల్వల కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

బియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

## హుజూర్‌నగర్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతాం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నియోజక వర్గకేంద్రంలో ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద పేదలకు సొంత ఇంటిని నిర్మించి ఇచ్చే సింగిల్ బెడ్‌రూం ఇండ్ల పనులను వేగవంతం చేసి జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని నాణ్యతతో ఇండ్ల నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలా గే అక్కడే నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఈ ప్రాంతంలో సాంకేతిక విద్యను విద్యార్ధులకు అందుబాటులోకితెచ్చి తొందరగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా నూతన అడ్వాన్ స్కిల్స్, రోబో టెక్నాలజీ, ఎలక్ట్రికల్ వెహికల్ రిపేర్, ప్రాసెసింగ్ టెక్నాలజీ వంటి నూతన కోరు ్సలను 170 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ నిర్మాణ పనులు జూన్ చివరి వరకు పూర్తి చేసి జూలైలో ఇక్కడ శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంత రం మంత్రి కా ్యంప్ కార్యాలయంలో ఆర్అండ్‌బి, డిఎంఎఫ్‌టి, పంచాయితీరాజ్, ఇంజనీరింగ్ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నియోజకవర్గ ంలో ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రహదారుల పనులు ఎక్కడెక్కడ ప్రారంభించారు, వాటి ప్రగతితోపాటు నిర్మాణ పనులు చేపట్టని వాటికి వెంటనే నిర్మాణం చేపట్టాలని, రహదారులు నిర్మించేటప్పుడు అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంభాలను విద్యుత్ అధికారులతో మాట్లాడి వాటిని పక్కకు జరిపి ఎలాంటి ఇబ్బందులు లేకుం డా నాణ్యతతో నిర్మించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,ఆర్అండ్‌బి ఎస్ఈ సీతారామయ్య, పిఆర్ఈఈ వెంకటయ్య, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, హౌజింగ్ ఎస్ఈ వెంకటదాసురెడ్డి, డిఈ జగన్,ఏఈ సాయిరాంరెడ్డి, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తకాలతో కుస్తీ

(మొదటి పేజీ తరువాయి..)

కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. దరఖాస్తులు చేసుకోక ముందు నుంచే ప్రిపేర్ అవుతున్నారు. గ్రంథాలయాలకు వెళ్లి జనరల్ నాలెడ్జ్ కి సంబంధించి పుస్తకాలు చదువుతున్నారు. అదేవిధంగా సబ్జక్ట్స్ కు సంబంధించి పుస్తకాలు కూడా కుస్తీ పడుతున్నారు. నలుగురు ,ఐదుగురు విద్యార్థులు కలిసి ఒకచోట చదువుతూ పలు అంశాలపై చర్చించుకుంటున్నారు. తెలియని విషయాలను తెలుసుకుంటున్నారు. అంతే కాకుండా నమూనా పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. సామర్థ్యాలను పరిశీలించుకుంటున్నారు. నమూనా పరీక్షల్లో ప్రశ్నలకు సమాధానాలు తప్పు రాస్తే ఆ తర్వాత సరిదిద్దుకుంటున్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకుంటున్నారు. ఆయా కోర్సుల్లో సీట్లు సాధించకపోతే సంవత్సరం వృధా అవుతుందని ఉద్దేశంతో నిరంతరము పుస్తకాలతో కుస్తీ పడుతూ సీట్లు సాధించే దిశగా కృషి చేస్తున్నారు. ఒత్తిడికి గురికాకుండా కూడా చూసుకుంటున్నారు. యోగ, ధ్యానం చేస్తున్నారు. ఆ తర్వాత మైండ్ రిలీఫ్ కాగానే తిరిగి పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. కొందరు విద్యార్థులు ఇంటి వద్ద ప్రిపేర్ అవుతుండగా మరికొందరు విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్నారు. సీటు సాధించటం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో కోచింగ్ కూడా ఇస్తున్నారు. ఆయా జిల్లాల్లో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు కోచింగ్ తీసుకుంటు న్నారు. వివిధ పేర్లతో ఏర్పాటుచేసిన కోచింగ్ సెంటర్లలో చేరి ఆయా కోర్సులకు సంబంధించి అంశాలపై అవగాహన పెంపొందించుకొని ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ ను నియమించి కోచింగ్ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు ఫీజుల గురించి ఆలోచించకుండా ఉన్నత విద్యకు సంబంధించి కోర్సుల్లో సీట్లు సాధించే లక్ష్యంగా కోచింగ్ తీసుకుంటూ పరీక్షలకు సిద్ధమవు తున్నారు. ఇది ఇలా ఉండగా సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే ఐదవ తరగతిలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయింది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ కొనసాగుతున్నాయి. జూన్ 1 నుండి వేసవి సెలవులు అనంతరం జూనియర్ కళాశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అడ్మిషన్ల ప్రక్రియ వేగవంతమైంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో కూడా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నారు. వేసవి సెలవుల్లోనే లెక్చరర్లు ప్రచారం చేపట్టారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల గృహాలకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ కాలేజీల్లో చేర్పించాలని కోరుతున్నారు. సాధించిన ఫలితాలను కరపత్రాల్లో ప్రచురించి ప్రచారం చేస్తున్నారు. కళాశాలలు జూన్ 1న ప్రారంభమైన తర్వాత మరోసారి ప్రచారం చేపట్టనున్నారు. డిగ్రీ కాలేజీల్లో ప్రథమ సంవత్సరం దోస్త్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. డిగ్రీ కాలేజీల్లో వినూత్న కోర్సులను ప్రవేశపెడుతూ విద్యార్థులను ఆకర్షించేలా ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒకవై పు ప్రవేశ పరీక్షలు మరోవైపు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది.

# మూడు నెలల బియ్యం ఒకేసారి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాల నుంచి దిగుమతి చేసుకునేలా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. రాబోయే వర్షాకాలం, వరదలు తదితర ప్రతికూల వాతావరణ పరిస్థితుల మూలంగా ప్రజలకు ఇబ్బంది తలెత్తొద్దు అన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. వాస్తవంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి సన్నబియ్యం పంపిణీకి అడుగులు వేసింది. సంపన్నులు తినే సన్నబియ్యంను సామాన్యులు తినే అవకాశం లభించడంతో క్షేత్ర స్థాయిలో ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమౌతుంది. ఒకేసారి మూడు నెలలకు సరిపోయే రేషన్ బియ్యం ఇచ్చే ఏర్పాట్లు చేయడంతో నేటి నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని రేషన్ షాపులకు దిగుమతి చేసే ఏర్పాట్లు శరవేగంతో సాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1640 నూతనంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా 3253 యూనిట్లు జూన్ మాసంలో పెరుగడంతో ప్రతి నెల 44 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యంను రేషన్ షాపులకు దిగుమతి జరగాల్సి ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలల బియ్యం పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యగా నిర్ణయంపై సర్వత్రా చర్చ జరుగుతుంది.

### బియ్యం కోటాలు ఇలా ఉన్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్ షాపుల పరిధిలో 2,18,963 రేషన్ కార్డుల ఉన్నాయి. మూడు నెలల కోటా కింది సదరు రేషన్ కార్డులకు జూన్ మాసంలో మూడు నెలల కోటా కింద 13517.796 టన్నుల బియ్యం అవసరం కానుంది. ఇందులో అంత్యోదయ కార్డుల కింద 13688 కార్డులు ఉండగా వాటికి 1437.240 టన్నులు, ఎఫ్ఎస్‌సి కార్డు దారులకు 12080.556 టన్నుల బియ్యం అవసరం ఉంది. నల్లగొండ జిల్లాలో 997 రేషన్ షాపుల పరిధిలో 484210 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందుకోసం 28718.868 టన్నుల బియ్యం అవసరం కానుంది. ఇందులో అంత్యోదయ కార్డుల కింద 30202 కార్డులు ఉండగా వాటికి 3171.210 టన్నులు, 453946 ఎఫ్ఎస్‌సి కార్డు దారులకు 25545.798 టన్నుల బియ్యం అవసరం ఉంది. అన్నపూర్ణ కార్డులు 62 ఉండగా వాటికి 18.60 క్వింటాళ్ల అవసరం ఉంది. సూర్యాపేట జిల్లాలో 610 రేషన్ షాపుల పరిధిలో 326057 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందుకోసం 18765.936 టన్నుల బియ్యం అవసరం కానుంది. ఇందులో అంత్యోదయ కార్డులు 19766 ఉండగా వాటికి 2075.430 టన్నులు, 306256 ఎఫ్ఎస్‌సి కార్డు దారులకు 16689.456 టన్నుల బియ్యం అవసరం ఉంది. అన్నపూర్ణ కార్డులు 35 ఉండగా వాటికి 10.50 క్వింటాళ్ల అవసరం ఉంది.

### నేటి నుంచి రేషన్ షాపులకు బియ్యం సరఫరా : అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి



ేsం(ద ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వచ్చే మూడు నెలలకు పిడిఎస్ బి య్యంను నేటి నుంచి రేషన్ షాపులకు ఎగు మతి చేయ డం జరుగుతుందని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ జి.వీరారెడ్డి తెలిపారు. జిల్లా పరిధిలోని 515 రేషన్ షాపులకు సరిపోయే 13517.796 టన్నుల బియ్యంను సరఫరా చేయడం జరుగుతుందని, జనగాం, వరంగల్, నల్లగొండ జిల్లాల నుంచి లబ్దిదారులకు సరిపడ సన్నబియ్యంను దిగుమతి చేసుకుంటున్నామని, అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ నుంచి లబ్దిదారులకు సదరు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆలోచనలోనుంచి మరో మార్గదర్శకం

**- బయోచార్‌జిల్లాలో బయోచార్‌తో ముందుకు వెళ్లాలని ఆకాంక్ష**

కొత్తగూడెం, మే 24 – ప్రభాతవార్త:





తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్“ అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు. ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్లులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు.దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు.బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో... బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది. కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను ఈ విధంగా వివరించారు: మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.

# ప్రజా పోరాటాల సారధి సిపిఐ

*కొండమల్లేపల్లి,24మే,ప్రభాతవార్త:*

ప్రజా పోరాటాల సారధి సిపిఐ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్ అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామశాఖసభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా దేశంలో సమానత్వం ఏర్పడలేదని అన్నారు.దేశ సంపద ఆదాని,అంబానీ వంటి కార్పోరేట్ శక్తులలో ఉందని విమర్శించారు.సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం కోసం ఎనలేని పోరాటాలు చేసిందని అన్నారు.గత కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమైందని,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.రుణమాఫీ పూర్తిగా అందరికీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు.ఈ నెల 29వ చెన్నమనేనిపల్లిలో జరిగే కొండమల్లేపల్లి 4వ మహాసభకు సిపిఐ కార్యకర్తలంతా హాజరై సభను విజయవంతం చేయాలని నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి,మండల కౌన్సిల్ సభ్యుడు కల్లు చరణ్‌రెడ్డి,సహాయ కార్యదర్శి సల్లోజు మల్లయ్యచారి,వర్త్యానాయక్,వలమల్ల ఆంజనేయులు,వెంకటయ్య,కిషోర్,సుంకయ్య, శ్రీరాములు,వీరస్వామి,మార్క్,వెంకటయ్య,ఇద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జారిపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతి

*చింతపల్లి,24మే,ప్రభాతవార్త:*



ఇంటిపై కప్పు ఎక్కుతూ ప్రమాదవశాత్తు నిచ్చెనపైనుండి జారిపడి తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఉమాంతలపల్లి గ్రామానికి చెందిన ఆరేకంటి నర్సింహ(59) గ్రామంలో కూలి పనుల చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.వర్షా కాలం కావడంతో ఇంటిలో కరెంటు లేకపోవడంతో గురువారంరోజు నిచ్చెన సహాయంతో ఇంటిపైకి ఎక్కేక్రమంలో కాలుజారి ప్రమాదవశాత్తు నిచ్చెనపైనుండి జారిపడ్డాడు.వెంటనే కుటుంబ సభ్యులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందనట్లు బంధువులు తెలిపారు.మృతుడి భార్య ముత్తమ్మ చింతపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మేమున్నామనే ధైర్యాన్ని కల్పించారు తోటి స్నేహితులు.మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన కంచోజు వెంకటా చారి ఇటటీవలి అనారోగ్యంతో మరణించారు.వెంకటాచారి తోపాటు 1998-99 సంవత్సరంలో కలిసి చదువుకున్న తోటి మిత్రులు శనివారం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి రూ.30,000 రూపాయలను ఆర్థిక సహాయం చేయడమే కాకుండా వారికి ఎటువంటి అవసరమున్నా మేమున్నామనే మనోధైర్యాన్ని కల్పించారు.కార్యక్రమంలో వెంకటాచారి మిత్రులు సిహెచ్.సుధాకర్, పి.రామచంద్రం , పి.కవిత, ఎం.పద్మ, కే.పురుషోత్తం, మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల సమితి ఎన్నిక

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

సిపిఐ నార్కట్పల్లి ఏడవమండల మహాసభ పలు తీర్మాలను చేసి అనంతరం నూతన మండలసమితిని ఎన్నుకోవడం జరిగింది .మండలంలో అక్కెనపల్లి వాగు నుండి ఆకారం వరకు కాల్వపనులను వెంటనే పూర్తి చేయాలని, నార్కట్పల్లి ఆర్టీసీడిపోకు అదనంగా 20 బస్సులు తెప్పించాలని,, నార్కట్పల్లిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ని రిపేర్ చేయించాలని, చెరువుగట్టు దేవస్థానానికి 20 కోట్లు నిధులు విడుదల చేయాలని, జూనియర్ కాలేజీ సొంత భవనం ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, బీబెల్లం గ్రామంలో పూర్తిచేసిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంచాలని తీర్మానించడం జరిగింది.సిపిఐ మండల కార్యదర్శిగా పెండ్యాల శంకర్,సహాయ కార్యదర్శులకు వంగాల నాగయ్య, వనం వాసుదేవులు తోపాటు 11 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ తెలిపారు.

## పలువురి మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

పట్టణంలోని వైయస్సార్ కాలనీకి చెందిన పొట్టేటి రాములు శనివారం అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ మృతదేహానికి పూలమాలలువేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ.5000/- ఆర్థిక సహాయం అందించారు.పట్టణానికి చెందిన మేడబోయిన నాగరాజు భార్య నరసమ్మ అకాల మరణం చెందగా ఆమె మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఆయన వెంట రాములు, మంద మారయ్య, మంద రవి, మంద గోపాలు, మంద ఎల్లయ్య ,మంద శంకర్,రుద్రాక్ష భాస్కర్ ,ముప్పిడి మహేష్, యాదగిరి జనగా కనకయ్య ,మచ్చ ఐలయ్య, సత్తయ్య, రాంబాబు పాల్గొన్నారు

## నిరుపేదలకు అన్నదానం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

నార్కట్‌పలి లోని మనం స్వచ్ఛంద సంస్థ నిరుపే దలకు ప్రతిరోజు



అన్నదానం కార్యక్రమం 267రోజులకు చేరుకుంది.శనివారం సిఐ కైగురి.నాగరాజు మంజు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా 100 మందికి అన్నదానం చేశారు. దైద నాగరాజు నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమంకు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరి,పోలే రాజు, మేడి హరికృష్ణ పాల్గొన్నారు.

## రాములుకు నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

నార్కెట్ పల్లి పట్టణం వైఎస్ఆర్ కాలనీకి చెందిన పొట్టెటి రాములు అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ ,వ ప్రజ్ఞాపురం సత్యనారాయణ తో కలిసి రాములు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో ఎండి.అజీజ్,బోడ శంకర్ ,జిల్లా చిన్న,భాస్కర్,స్వామి, సైదులు, సుమంత్ ,నర్సింహా, ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## నకిలీ బంగారం కేసులో వ్యక్తి అరెస్ట్

*మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త*



స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ నకిలీ బంగారం కేసులో హిందుపురంకు చెందిన హెచ్.ఆర్.అశోక్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామని తెలిపారు. ఈనెల 6వ తేదిన స్థానిక ఇరిగెల శంభిరెడ్డి హిందుపురంకు చెందిన అశోక్ నమ్మించి రూ.3 లక్షలు నగదు తీసుకొని నకిలీ బంగారం ఇచ్చాడని అట్టి విషయంలో గతంలో శంభిరెడ్డి పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని అట్టి కేసులో బాద్యుడైన హిందుపురం అశోక్‌ను నేడు అరెస్ట్ చేశామని వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*గరిడేపల్లి, మే 24, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లి ఆర్టీసీ



బస్ స్టేషన్ సమీపంలో ఉన్న యూటర్న్ వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గరిడేపల్లి కి చెందిన ప్రధాని వెంకన్న గుండాల మిట్ట ప్రాంతం నుంచి గరిడేపల్లికి వస్తుండగా ఆర్టీసీ బస్ స్టేషన్ గుండాలమ్మ దేవాలయం సమీపంలో ఉన్న యూటర్న్ దాటుతుండగా హుజూర్నగర్ నుంచి నేరేడుచర్ల వైపుకు వెళుతున్న కారు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ప్రధాని వెంకన్న అనే వ్యక్తికి కాలు తెగటమే కాక, తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి సంఘటనపై విచారణ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*



రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మరణించిన ఘటన శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే … సితవానిగూడెం కాలనీకి చెందిన ఒంటెద్దు గోపాల్ రెండో కుమారుడు ఒంటెద్దు సాయి (24) ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా అదుపుతప్పి ఎదురుగా వస్తున్న పశువులను ఢీకొట్టగా తీవ్ర గాయాల పాలయ్యారు. గమనించిన స్థానికులు సాయిని హైదరాబాదులోని మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్‌లో తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. గత సంవత్సరం ప్రేమ వివాహం చేసుకొని 9 నెలల కొడుకు ఉన్నట్లుగా బంధువులు తెలియజేశారు. కాగా సాయి మృతితో సీతవాని కాలనీ శోకసంద్రంగా నిండిపోయింది. ఇటీవల ప్రేమించి పెండ్లి చేసుకుని నూరేళ్ళ జీవితాన్ని ఊహించుకున్న సాయి భార్య, సాయి మృతితో గుండెలో పగిలేలా రోధించింది. తన భార్య రోధన చూపరులను కన్నీటిపర్యంతానికి గురి చేసింది.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి అవసరమైన నిధులను కేటాయించి తోడ్పడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను కలుసుకునిశాసన సభ్యులు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, నకిరేకల్ మాజి ఎంపీపీ గంగాధర్ ,జిల్లా నాయకులు బండా సాగర్ రెడ్డి కోరారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులను శాలు వాలతో ఘనంగా సన్మానించి నియోజకవర్గఅభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం



చిలుకూరు మే 24 (ప్రభాతవార్త)

చ్లిలుకూరు మండల స్థాయిలో ఉపాధ్యాయులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో పార్టిసిపేషన్ పొందిన ఉపాధ్యాయులు ఈ కవిత పాలెం నారం ఏసీ పాల్ రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పాలేన్నారం ఎన్ గురువారెడ్డి నారాయణపురం లకు ఐదు రోజుల కార్యక్రమంలో మండల విద్యాధికారి మాగి గురవయ్య చేతుల మీదుగా శనివారం ఘనంగా సత్కరించారు పవన్ కుమార్ ఆంజనేయులు సన్మానించారు.

## ప్రజా చైతన్యంతో నేరాలు అదుపులోకి

మునగాల మే 24 (ప్రభాతవార్త)



ప్రజా చైతన్యంతోనే నేరాలు అదుపులోకి వస్తాయని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం రేపాలలో గ్రామస్తులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, అరికట్టే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు.ప్రతి ఒక్కరూ బాధ్య తాయుతంగా నడుచుకున్నప్పుడే నేరాలు అదుపులోకి తీసుకురా వచ్చున్నారు. గతంలో పల్లెల్లో కక్షలు కార్పన్యాలకు పోయి జీవితాలు చిన్నభిన్నమై పోయాయన్నారు. ఇటీవల కాలంలో యువత పెడదోవన పడి డ్రగ్స్, సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు . తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు వారి యొక్క ప్రవర్తన గమనిస్తూ ఉండాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో దొంగతనాలు జరగకుండా జరిగిన వాటిని త్వరితగతిన రికవరీ చేసేందుకు ఉపకరిస్తాయి అన్నారు. తగాదాల వలన కేసులపాలై జీవితాలు కోర్టుల చుట్టూ తిరుగుతూ పిల్లల భవిష్యత్తు దెబ్బ తినే అవకాశం ఉంద న్నారు. మానవ తప్పిదాల వల్లనే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

## కోదాడ వాసికి ఉస్మానియా డాక్టరేట్

కోదాడ, మే 24, (ప్రభాతవార్త):



కోదాడ పట్టణానికి చెందిన చింతలపాటి మమత నాగేంద్రంకు ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవి ద్యాల యం డాక్టర్ ప్రకటించి ది.ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో "కోవిడ్ మహ మ్మారికి ముందు తరువాత ఇన్సూరెన్స్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం" అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యవేక్షణలో చింతలపాటి మమత పిహెచ్డి పూర్తి చేయడంతో ఈ డాక్టరేట్ వరించింది.మమతకు డాక్టరేట్ వరించడంతో పట్టణానికి చెందిన మమత నాగేంద్రం, తల్లిదండ్రులు శ్రీరాములు నాగమణి వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## పాఠశాలలు ఉన్న ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు అందించాలి

కోదాడ, మే 24 ,(ప్రభాతవార్త):

పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు, నోటు పుస్తకాలు పాఠశాలలకు చేర్చాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మండల స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిబిరానికి హాజరైన డీఈవో అశోక్ కు వినతి పత్రం అందచేశారు. పాఠ్య పుస్తకాలు ఆలస్యం కావడం మూలంగా విద్యార్థుల చదువుకుంటూ పడుతుందని అధికారులు జాప్యం చేయకుండా పంపిణీ చేయాలని కోరారు. జిల్లాలో ఈనెల 25 నుండి 30 వరకు జరిగే యుటిఎఫ్ బడిబాట ప్రచార జాతాకు సమాజంలో అందరూ భాగస్వాము లు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, చింతలపాలెం మండల నీజూనీ కన్వీనర్ బ్రహ్మయ్య సీనియర్ నాయకులు సనత్ కుమార్, శ్రీనివాస్ రావు, ఓంకార్, ఎం శ్రీనివాసరావు, ఉపేందర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



మునగాల మే 24 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని నారాయణగూడెం చెందిన ఎస్ కే జానీపాషా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామానికి చెందిన గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జానీ పాషా అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. గౌడ సంఘం నుంచి సేకరించిన డబ్బులను కుటుంబ సభ్యులకు అందించినట్లు చెప్పారు. ఆపదలో ఆదుకునే దిశగా గౌడ సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు ,వీరస్వామి, వెంకన్న, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన వితరణ



మునగాల మే 24 (ప్రభాతవార్త)

మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామం లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్. కనగాల నారాయణ కూతురు కనగాల దివ్య పుట్టిన రోజు సందర్భంగా అనాధలకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్కరు తమ కుటుంబంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలు కు ఆశ్రమంలో ఉన్న వారికి ఇలా అన్న వితరణ చేసి వారి ఆకలి తీర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఆశ్రమానికి తన వంతుగా ఆర్థిక చేయూత నందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి. విజయమ్మ ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి. తదితరులు పాల్గొన్నారు


## నాణ్యమైన విద్యాబోధన చేయాలి



నడిగూడెం, మే 24, (ప్రభాతవార్త):

మండలంలోని ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు ఇచ్చిన శిక్షణ శనివారం ముగిసింది. ముగింపు సమావేశంలోజిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలం లో సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుని రిసోర్స్ పర్సన్ గా జిల్లాకు పిలిచి ఐదు రోజుల శిక్షణ ఇచ్చి వారిని మండల శిక్షణ కేంద్రానికి పంపామన్నారు.ఉపాధ్యాయ శిక్షణలో నేర్చుకున్న మెలకువలను ఆటుపాటలను పాఠశాలలో సద్వినియోగం చేసుకొని విద్యార్థుల సంఖ్య ను పెంచుకుంటూ నాణ్యమైన బోధనను కొనసాగించాలని ఉపాధ్యా యులను కోరారు.పాఠశాలలో గత విద్యా సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను మెరుగుపరచుకోవాలని సూచించారు .కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని నడిగూడెం మండల విద్యాధికారి బి ఉపేందర్ రావ్ శాలువాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో చింతలపాలెం మేళ్లచెరువు మండలాల విద్యాధికారులు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిక్షణకు ఆర్పీలుగా పి శ్రీనివాస్, వి కోటయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, వై వెంకన్న, పి శ్రీధర్, చంద్రారెడ్డి ,నరసయ్య, వ్యవహరించారు. శిక్షణలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, భాస్కర్, సనత్ కుమార్, కరుణ, స్వరూప, జ్యోతి, చంద్రకళ, రవీందర్ రెడ్డి, పుల్లయ్య, నాగేశ్వరరావు, నర్సి రెడ్డి, సూరమ్మ ,ప్రవీణ, పద్మావతి ,నాగమణి, సైదులు, నరేష్, ఈ వీరస్వామి సీఆర్పీలు నందిగామ రామారావు గురుస్వామి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## ముందుకు సాగని రోడ్డు నిర్మాణ పనులు



నడిగూడెం, మే 24, (ప్రభాతవార్త):

మండలంలోని రత్నవరం నుండి ఆకుపాముల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. నిర్మాణ పనులు చేపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికీ పూర్తి గావించలేదు. దీంతో వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న రోడ్డును పెకిలించి డస్ట్ పోసి వదిలేశారు. దీంతో దుమ్ము లేస్తూ రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులకు రోడ్డు నిర్మాణ విషయమై పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ రోడ్డును డబల్ రోడ్డు గా నిర్మించేందుకుగాను శంకుస్థాపన చేశారు. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. రోడ్డు నిర్మాణము పూర్తి గావించాలని పలుసార్లు ఆందోళనలు కూడా చేపట్టారు. ఆయనప్పటికీ నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తే మునగాల, కోదాడ తదితర మండలాలకు ప్రయాణము సౌకర్యంగా ఉంటుంది. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రచారం

నడిగూడెం, మే 24, (ప్రభాతవార్త):



వచ్చే వానాకాలం నుండి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని నడిగూడెంకు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) కోరారు. శనివారం మండల పరిధిలోని చాకిరాల, రత్నవరం, తెల్లబెల్లి, ఎక్కలాసఖాన్ పేట, రామాపురం గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై రైతుచైతన్య కార్యక్రమం లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా అందుబాటులోలభించే సహజసిద్ధ పద్ధతులతో పంటలలో ఆశించే చీడ, పీడలను నివారించవచ్చని రైతులకు వివరించారు. అలాగే గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో నేలసారం పూర్తిగా దెబ్బతిన్నదని నేల సారం పెంపొందించాలంటే పశువుల పెంట వాడాలని,పచ్చి రొట్ట పంటలు సాగు చేయాలని, జీవామృతం, ఘన జీవామృతం వాడితే మంచి ఫలితం ఉంటుందన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే రసాయన రహిత వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీరువా బహుకరణ




నడిగూడెం, మే 24, (ప్రభాతవార్త):

మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ తన తండ్రి కొమ్ము దానేలు జ్ఞాపకార్థం శనివారం వైద్య ఆరోగ్య శాఖకు బీరువాను బహూకరించారు. సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమ, ప్రమీల, నసీమా, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

బీబీనగర్, మే 24 (ప్రభాతవార్త):
ఖవిద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈనెల 20 నుండి నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు వ్యాయామశిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులకూ మంచి ఆరోగ్యాన్ని అందించే విధంగా ఉపయోగించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిర ప్రేమ జ్యోతి, స్టేట్ అబ్జర్వర్ జి. మాధవి బండారి, డి ఆర్ పి లు రఘువీర్ సింగ్, కే. గోపాల్ ఏ. మంజుల, బి. మహేష్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కె. దశరథ రెడ్డి, సంఘ బాధ్యులు పి. కృష్ణమూర్తి, మధుసూదన్, నాతి కృష్ణమూర్తి, మల్లేశం, స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## నూతన తహసిల్దార్ గా వెంకన్న బాధ్యతలు స్వీకరణ

మోతె మే 24 (ప్రభాత వార్త)..
మండల నూతన తహసిల్దార్ గా ఎం.వెంకన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. జనగాం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవాసులకు మెరుగైన సేవలను అందేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.



## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

11,500 నగదు స్వాధీనం

మిర్యాలగూడ, మే 24 (ప్రభాతవార్త)
ౖ మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం శివారులో మూసీ నది పరివాహక ప్రాంతంలో గుట్టుగా పేకాట ఆడుతున్న స్థావరంపై శుక్రవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకను పసిగట్టిన పదిమంది పేకాట రాయుళ్లు అక్కడ నుండి పారిపోగా పోలిశెట్టి అజయ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనలో 11,500 రూపాయల నగదు లభించినట్లు, రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వ్యవసాయంలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

చౌటుప్పల్, మే 24 (ప్రభాతవార్త)



రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డా. బద్రి నాయక్, డా!!! అనిల్ కుమార్ లు తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని మసీదు గూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డా. బద్రునాయక్, డా. అనిల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల గురించి వివరించారు. తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం, ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి, చెట్లను పెంచుట, వరి, పత్తి, కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యల గురించి, మేలైన విత్తన వంగడాల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారిణిలు కే సోని, పి సౌమ్యశ్రీ, మాజీ సర్పంచ్ వాకిటి భూ లక్ష్మమ్మ భూపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వృత్యాంతర శిక్షణ ముగింపు

తుంగతుర్తి . మే 24. ప్రభాత వార్త..



మారుతున్న పరిస్థితిలకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. శనివారం వృత్యాంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదులలో యోగాత్మకంగా విద్యార్థులకు బోధన చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం లో తరగతి నిర్వహణతో విద్యార్థులకు బోధించే బోధనలో మార్పులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్పి ఆంజనేయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్, మే 24 (ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని లింగోజీగూడెం గ్రామశాఖ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వినుకొండ యాదగిరివారి పక్షవాతానికి గురై అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పి, తమ మానవీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఢిల్లీ మాధవ రెడ్డి, తాడూరి పరమేష్, తూర్పునూరు నరసింహ గౌడ్, సతీష్ గౌడ్, వెంకటేష్, రమణగోని రఘు, సంగిశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని వచ్చిన జవాన్‌కు సన్మానం

బయ్యారం,మే24,(ప్రభాతవార్త):
జిల్లాలోని బయ్యారం మండలకేంద్రానికి చెందిన షేక్ ఖాసీం-యాకుబీల కుమారుడు షేక్ అజహార్ ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ఆపరేసన్ సింధూర్‌లో పాల్గొని తన స్వగ్రామానికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, ఎంఈవో దేవేంద్రచారిల ఆధ్వర్యంలో బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో షేక్ అజహార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జవాన్ అజహార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనడం బయ్యారం బిడ్డగా, మహబూబాబాద్ జిల్లా వాసిగా చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, రామారావు, భాస్కర్, రమేష్, కిరణ్‌సింగ్, శ్రీరామ్, భాస్కర్‌చారి, సాదిక్‌పాషా, వసంతకుమారి, తారాబాయి, సరస్వతి, శ్రీలత, అరుణ, సంధ్యారాణి, విజయశాంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యను వ్యాపారమయంగా మార్చుతున్న పాలకులు




చౌటుప్పల్, మే 24 (ప్రభాతవార్త
రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వ్యాపారమయంగా మారుతుందని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వ కనుసన్నల్లో నడుపుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ఆరోపించారు. చౌటుప్పల్‌లో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతుల్లో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు, మండల కార్యదర్శి తెగుల్ల శ్రీనివాస్, వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, పుట్టల ఉదయ్‌కుమార్, పొట్లచెర్వు గాయత్రి, నరేందర్ తదితరులున్నారు.

## కుక్క కాటుతో బాలికకు తీవ్ర గాయాలు

మహబూబాబాద్ టౌన్,మే24,(ప్రభాతవార్త):
పిచ్చికుక్క కాటుతో బాలికకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాకలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం నెహ్రూసెంటర్‌లో పిచ్చికుక్క ఒక వ్యక్తిని కరిచి గాయాలపాలు చేసి పక్కనే ఉన్న పత్తిపాకకు చెందిన మూడు కుక్కలను కరిచింది. అదేక్రమంలో చుక్క శ్రీకాంత్ కుమార్తె చుక్క రియాను కరిచి గాయాలపాలు చేసింది. దీంతో కుటుంబ సభ్యులు బాలికలను స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పట్టణంలో రోజురోజుకు కుక్కల బెడద ఎక్కువైందని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వీధికుక్కలను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఎల్బీసీ పనులను పునః ప్రారంభించి మా హయంలోనే పూర్తి చేస్తాం

*-44 కిలోమీటర్ల ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం భూమిని డెన్మార్క్ నుండి హెలికాప్టర్ తెప్పించి ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే*

*-కృష్ణా నది జలాల్లో 70 శాతం తెలంగాణకు ఇవ్వాలని కృష్ణ బచావత్ ట్రిబ్యునల్ ముందు ఉంచాం.*

*- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రాధాన్యత క్రమంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం*

*-రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి*

*కట్టంగూర్, మే 24, ప్రభాతవార్త*

గ్రత టిఆర్ఎస్ ప్రభుత్వ నిరక్ష్య్లం వల్ల కూలిపోయిన ఎస్.ఎల్.బి.సి పనులను పునః ప్రారంభించి తమ హయాంలోనే పూర్తిచేసి సాగునీరు అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు మండలంలోని అయిటిపాముల వద్ద రూ. 100 కోట్లతో చేపట్టనున్న ఐటిపాముల లిఫ్ట్



తర్వాత పారదర్శకంగా పనులు చేస్తున్నామని,

తోపాటు, కృష్ణా నదిపై చేపట్టిన అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఐటిపాముల ఎత్తిపోతల పథకం కు ఆసిఫ్ నగర్ నుండి లింక్ చేయాలని, నవంబర్ డిసెంబర్ లోపు ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐటిపాములతో పాటు, బసవపురం గంధమల్ల పై దృష్టి సారించి





ఇరిగేషన్ పనులపై స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి సొరంగం వెళుతున్న 44 కిలోమీటర్ల భూమిని ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే చేయించేందుకు డెన్మార్క్ నుండి హెలికాప్టర్ తెప్పించి లైడార్ సర్వే చేయించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న టన్నెల్ పనులు ప్రపంచంలోనే అత్యంత ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ నిరక్ష్య్లం వల్ల కృష్ణ, గోదావరి నది జలాల లో ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ ,ఖమ్మం రైతాంగంతో పాటు, రాష్ట్ర రైతాంగానికి నష్టం జరిగిందని అన్నారు. కృష్ణ బచావత్ ట్రిబ్యూనల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు కేటాయిస్తే, గత ప్రభుత్వ హయంలో 512 ఎంసీలు ఆంధ్రకు, 299 టిఎంసిలు తెలంగాణకు సరిపోతుందని రాతపూర్వకంగా ఇచ్చారని, తాము అధికారంలోకి వచ్చాక ఈ కేటాయింపులను పునః సమీక్షి ంచి కృష్ణాజిల్లాలో 70!! తెలంగాణకు ఇవ్వాలని బచావత్ ట్రిబ్యునల్ ముందు ఉంచడంతోపాటు, గతంలో ఇచ్చిన తీర్పు కేసును రీ ఓపెన్ చేయించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పై పెట్టిన లక్ష కోట్ల ధనం వృధా అయిందని, కాలేశ్వరం కూలిపోయినప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో లేని విధంగా ఈ ఖరీఫ్లో 153 లక్షల మెట్రిక్ టన్నులు, యాసంగిలో 130 లక్షల మెట్రిక్ టన్నులు, మొత్తం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి భారతదేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టించిందని తెలిపారు.

తుమ్మడి హట్టి వద్ద 38 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు కట్టేందుకు రాజశేఖర్ రెడ్డి హయాంలో శంకుస్థాపన చేయగా, గత ప్రభుత్వం దీన్ని మూడింతలు పెంచి తుమ్మడిహట్టి నుండి మేడిగడ్డకు మార్చిందని ,తుమ్మిడి హట్టిలో ప్రాజెక్టు నిర్మించకపోవడం వల్ల 62 వేల కోట్ల రూపాయలు వృధా అయ్యిందని, ఒకవేళ ఈ 62,000 కోట్లు ఆదా అయి ఉంటే ఈ మొత్తంతో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు అవకాశం ఉండేదని తెలిపారు. తాము ప్రభుత్వంలోకి వచ్చిన కాలేశ్వరంపై విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో విచారణ చేపట్టామని, జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నేతృత్వంలో విచారణకు ఆదేశించామని అన్నారు . రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని , నీటిపారుదల శాఖను పటిష్టం చేయడంలో భాగంగా 1100 మంది ఇంజనీర్లను, 1800 మంది లస్కర్లను నియమించామని తెలిపారు .తమ ప్రభుత్వ హాయంలోనే పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, ఎస్ఎల బీసీ, డిండి తదితర ప్రాజెక్టులన్ని పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. అయిటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ ను డిసెంబర్ లోగా పూర్తిచేసి 8000 ఎకరాలకు సాగు నిరంధించనున్నట్లు మంత్రి వెల్లడించారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్ విషయంలో రైతులతో చర్చించి ఓపెన్ కాలువ లేదా పైపుల ద్వారా ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంకు సూచించారు. భూసేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నదని, భూసేకరణ సాధ్యం కాకపోతే పైప్లైన్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో మాట్లాడి ఒప్పించాలని కోరారు.

ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తికి ఏజెన్సీ అధిక ప్రాధాన్య పెంచి డిసెంబర్ లోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోకి వచ్చే గంధమల్ల లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ సమస్యను దృష్టిలో ఉంచుకొని లిఫ్ట్ ఇరిగేషన్ సామర్థ్యాన్ని తగ్గించి పనులు ప్రారంభించేలా ఆదేశించడం జరిగిందని, బున్యాధిగాని కాలువ, ధర్మారెడ్డి కాల్వ,పిల్లయి పల్లి కాల్వలకు 500 కోట్లు మంజూరు చేసి ఇటీవలే హైదరాబాద్లో సమావేశాన్ని నిర్వహించి ఈ మూడు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టామన్నారు. అలాగే బసవపూర్ ఇరిగేషన్ భూ సేకరణకు వచ్చే నెలలో అవసరమైన నిధులను మంజూరు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. దిండి ఎత్తిపోతల పథకానికి 1800 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగిందని, దున్నపోతుల గండిబోత్తలపాలెం సాగునీరు అందిస్తే 50వేల ఎకరాలకు నీరు వస్తుందని, అలాగే బ్రాహ్మణ వెల్లేముల, ధర్మారెడ్డి కాలువ, పిల్లాయపల్లి కాలువ, బునియాది గాని కాలువ తదితర లిఫ్ట్ల ద్వారా నకిరికల్ ప్రాంతానికి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు రానుందని తెలిపారు. పిల్లాయిపల్లి కాలువ ద్వారా చెరువులు నింపే అవకాశాన్ని కల్పించాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తే 8000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. శాసనమండలి సభ్యులు శంకర నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు లిఫ్ట్ ఇరిగేషన్లు, ప్రాజెక్టుల పూర్తి కికృషి చేస్తున్నదని, ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మూడు మండలాలకు తాగునీరు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. నల్గొండ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కట్టంగూర్, నకిరేకల్, శాలిగౌరారం మండలాల్లోని 8 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని, ఓపెన్ కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కు 101 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, 200 ఎకరాల భూసేకరణ అవసరం ఉందని, ఇందుకు రైతులు సహకరిస్తే డిసెంబర్ లోపే ప్రాజెక్టును పూర్తి చేయొచ్చని తెలిపారు. అంతకు ముందు మంత్రి లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించడమే కాకుండా, ఇరిగేషన్ శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు.

ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలు మంత్రికి తెలియజేశారు. కాగా ఇరిగేషన్ఇంజనీర్లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మండల తహసిల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి పెల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసుపాదం, గాదగోని కొండయ్య, గాజుల శ్రీనివాస్ గౌడ్, గాజుల సుకన్య, పెద్ది యాదగిరి, బెజవాడ సైదులు, ఎడ్ల పెద్ద రాములు, ముత్యాల లింగయ్య




## మునుగోడులో బహిరంగ చెత్తపై నిషేధం ..ఉల్లంఘనకు జరిమానా తప్పదు.



*మునుగోడు మే 25 ప్రభాత వార్త*

మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో బహిరంగంగా చెత్తను వేయడాన్ని నిషేధించామని ఇంచార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్ స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. శనివారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి విజయభాస్కర్ రోడ్ల వెంబడి ఉన్న కిరాణా, ఎరువుల దుకాణాలు, ఎలక్ట్రానిక్ షాపులకు ముందస్తు నోటీసులు ఇచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వ్యతిరేకించారు.

గ్రామ ప్రజలంతా పరిశుభ్రతను పాటించి నిబంధనలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కె. స్వరూపారాణి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సిబ్బందిలో దత్తు, దస్తగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి

*చింతపల్లి,24మే,ప్రభాతవార్త:*



పహల్గామ్లో ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతిగా మన భారత సైన్యం పాకిస్తాన్పై చేసిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా దేవరకొండ పట్టణంలో నేడు నిర్వహించే తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీ కమిటీ దేవరకొండ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5గంటలకు టిటిడి కళ్యాణ మండపంనుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు, యువతీ యువకులు, మహిళలు, స్వచ్ఛంధ సంస్థలు భారతీయులందరూ కలిసి ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెన్నం శేఖర్, సీనియర్ నాయకులు కుకడపు రామకృష్ణ, నాళ్ల శివకుమార్, బొడ్డు మహేష్, నల్ల సైదులు, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు.

ప్రభాతవార్త కేతేపల్లి మే 24

విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 ఐఎన్టీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో కేతపల్లి సెక్షన్ లో మేడే ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు, ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా కంపెనీ అధ్యక్షులు లీ. సురేష్ కుమార్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు, వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల మీద నిరంతరం పోరాటం చేసే యూనియన్ 327 అని అలాగే విద్యుత్ సంస్థ లో ఆర్టిజన్స్, ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు, స్పాట్ బిల్లింగ్, స్టోర్ హమాలీ, వివిధ రకాల



కార్మికుల సమస్యల మీద అతి త్వరలో ప్రభుత్వంతో చర్చలు జరపడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమయం ఇచ్చినారు, కావున కార్మికుల సమస్యల గురించి పూర్తిగా వివరించి, త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్ కుమార్ రెడ్డి, నల్గొండ డివిజన్ అధ్యక్షులు కోమటిరెడ్డి సమిరెడ్డి, కార్యదర్శి పాండు, శ్రీనివాసులు, రాములు, శ్రీను, వెంకన్న, వెంకట్రావు, నరేందర్, గోపి, సైదులు, రవికృష్ణ, ఉమాచారి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉమాపతి, బుచ్చి రాములు, బిక్షం రెడ్డి, నాగిరెడ్డి శంకరయ్య, కార్మికులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.




# మూడు చోట్ల అండర్ పాసింగ్ ఏర్పాటు

చిట్యాల, మే 24, ప్రభాతవార్త

ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్డు ప్రమాదాల నివారణకు గాను చిట్యాల పట్నణలో 65 వ జాతీయ రహదారిపై మూడు చోట్ల అండర్ పాసింగ్ లను ఏర్పాటు చేయాలని శనివారం చిట్యాల మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన ఆఖిల పక్ష నాయకుల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. చిట్యాల మున్సిపాలిటీలో శనివారం నిర్వహించిన అ ఖిలపక్ష సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం జాతీయ రహదారిపై నిర్మించిన మట్టికట్టపై ఒకే అండర్ పాసింగ్ ఇవ్వటంతో పట్టణ ప్రజలంతా ఊరంతా తిరగాడాల్సి వస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అండర్ పాసింగ్ ను మూడు చోట్ల ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరారు. మూడు చోట్లు అండర్ పాసింగ్ నిర్మాణాలను చేప్పటేందుకుగాను



సహకరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసి సమస్యను పరిష్కారించాలని ఈ మెరకు సమావేశంలో తీర్మానం చేశారు. నారబోయిన శ్రీనువాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి , డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్యగౌడ్, పోల్లేపల్లి సత్యనారాయణ, బీజేపీ జిల్లా నాయకులు చికిలంమెట్ల ఆశోక్, మాస శ్రీనువాస్, నాయకులు గుండెబోయిన సైదులు, మేడి శంకర్, కొంపెల్లి అశోక్, జనుకల లింగస్వామి. దేశపాక రాజేష్, బొబ్బల రాంరెడ్డి చోల్లేటి శ్రీకాంత్, ఆగు అశోక్ పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని పల్లె దావఖాన సిబ్బంది.

## ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు, సిబ్బంది పట్టించుకోని మెడికల్ సూపరింటెండెంట్

ప్రభాతవార్త కేతేపల్లి మే 24



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం అసలే ఎండలు మండిపోవడంతో వడదెబ్బతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వైద్యం అందంక ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి .... కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో ప్రభుత్వ సబ్ సెంటర్లో వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు, ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి సమయపాలన పాటించకపోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి, శుక్రవారం11.30 గంటలైన వైద్యాధికారి రాకపోవడంతో రోగులు ఉదయం 8 గంటల నుంచి నిరీక్షి ంచారు. గత కొంతకాలం నుండి నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రతిఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించి రోగులకు వైద్య సేవలందించాలని ఆదేశించిన సిబ్బంది మారకపోవడం గమనార్హం.

# ఉపాధ్యాయ శిక్షణతో పాఠశాలల బలోపేతం

కట్టంగూర్, మే 24, ప్రభాతవార్త

ప్రాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ శిక్షణలు ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. కట్టంగూరు మండలం లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గత ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రస్తుత విద్యా విధానం విద్యార్థి కేంద్రీకృతమైన విద్యా విధానం కాబట్టి విద్యార్థులకు ఏది అవసరమో అది బోధించాల్సిన అవసరం ఉందన్నారు అందుకొరకు తగిన విధంగా ఉపాధ్యాయులను తర్ఫీదిస్తున్నామని ప్రభుత్వ బడుల్లో 100!! నమోదు సాధించాలని నమోదైన ప్రతి విద్యార్థికి గుణాత్మక విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై



ఉందన్నారు. ప్రభుత్వ బడులు మానవనలను అభివృద్ధిపరిచే పరిశ్రమలుగా ముఖ్యమంత్రి పేర్కొన్నారని మానవ వనరులను అభివృద్ధి పరిచే దిశగా మనమందరం పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని నమ్మకం సమాజానికి కలిగే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఐదు రోజు శిక్షణలో మంచిగా పాల్గొన్న ఉపాధ్యాయుల కు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా సట్టు గోపి, శ్యామల రవికుమార్, పుట్ట రాములు, ఎస్. నర్సిరెడ్డి, సిహెచ్ నరేష్, బి. శ్రీనివాస్, సమ్మెట తిరుమలేష్, జి. సంధ్యారాణి పాల్గొన్నారు.

## నరేందర్ కు మంత్రి తుమ్మల ఘన నివాళి



చిట్యాల రూరల్, మే 24, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వెంకటేశ్వరావు ద్వితీయ కుమారుడు నరేందర్ (56) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆగ్రామంలోని మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు శనివారం హాజరై నరేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి తండ్రి వెంకటేశ్వరావును పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నరేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహ్మారెడ్డి, సుంకరి మల్లేష్ గౌడ్, దుబ్బాక వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

కట్టంగూర్, మే 24, ప్రభాతవార్త

విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కట్టంగూర్ సబ్ ఇన్ స్పెక్టర్ మునుగోటి రవీందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అయిన కట్టంగూర్ లో విలేకరులతో మాట్లాడుతూ విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు గుర్తింపు పొందిన కంపెనీ ప్యాకింగ్, లేబుల్ తనిఖీ చేసుకోవాలని, విడి విత్తనాలతో ప్రమాదమన్నారు. గ్రామాల్లోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వ్యాపారులను, మధ్యవర్తులను నమ్మవద్దని, గుర్తింపుపొందిన విత్తన దుకాణాలు, వ్యాపారుల నుండి విత్తనాల కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన వితానాలు అందించడం విత్తన సంస్తల, డీలర్ల బాద్యత పరిగణించాలన్నారు. ఆరుగాలం కష్టపడే రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన సంస్థలు, డీలర్లు, వ్యాపారులపై ఉందని దీనిని వారు విస్మరించవద్దన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ తప్పదు, షీట్స్ నమోదు చేస్తామని ఎస్సై రవీందర్ హెచ్చరించారు. మండలంలో నకిలీ విత్తనాల సమాచారం ఉంటే తమకు తెలయచేయాలని ఎస్సై సూచించారు.



## రేవంత్‌రెడ్డి పర్యటన అంటే నిర్బంధాలు,అరెస్టులేనా....

మర్రిగూడ,24మే,ప్రభాతవార్త:



రేవంత్‌రెడ్డి పర్యటన జరిగిన ప్రతిసారీ ముందస్తు అరెస్టులు, నిర్బంధాలు ఎందుకు..ప్రజాపాలన అంటే ఇదేనా అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ప్రశ్నించారు. మొన్న నాగర్‌కర్నూల్ పర్యటనలో చెంచు సోదరులను, నేడు జహీరాబాద్‌లో రైతులను అరెస్టు చేశారని శనివారం ఆయన ఒక ప్రకటనలో అన్నారు. నిమ్స్ చుట్టూ ఉన్న గ్రామాలను అష్టదిగ్బంధనం చేయడం జరిగిందని, ఇది ఏవిదంగా ప్రజాపాలన అవుతుందన్నాని అన్నారు. ఇలా చెప్పుకుంటూపోతుంటే ఎన్నో ఉన్నాయని, నిర్భంధాలు, కంచెలు, అరెస్టు లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన జరిగే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అక్రమంగా అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చెరుకు లింగంగౌడ్ ప్రకటనలో అన్నారు.

# ఇంటర్మీడియట్ గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్

*పెద్ద అడిశర్ల పల్లి,24 మే ప్రభాతవార్త:*

భారత విద్యార్థి ఫెడరేషన్ ముఖ్య కార్యకర్త సమావేశం శనివారం నాడు మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఎత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పొరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కొనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందని




అన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ , దేవరకొండ డివిజన్ అధ్యక్షులు జెల్లెల ఇద్ది రాములు,పొట్ల రాకేష్,దున్న రవి,రామావత్ రాజేష్,ఉప్పల గణేష్, లతా నియల్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న కుటుంబానికి అండగా ఉంటా

*మే 24 ప్రభాత వార్తా*

తిప్పర్తినల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు... బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త, జిల్లా వికలాంగుల సంఘం నాయకులు... తగుళ్ల వెంకన్న మరణించడంతో.. తిప్పర్తి మండలం సర్వారం గ్రామంలోని వారి నివాసంలో.. తగుల వెంకన్న చిత్రపటానికి పూలమాలలు సమర్పించి.. నివాళులర్పించారు. తన గెలుపు కోసం.. తాను ఇండిపెండెంట్ గా పోటి చేసినప్పటి నుంచి, తన విజయం కోసం ఎంతో కృషి చేశాడని.. పార్టీ కోసం నమ్మకంగా పనిచేశారని... అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని.. అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు.. కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా 20 వేల రూపాయల, ఆర్థిక సహాయం అందజేశారు.. తిప్పర్తి మండల పార్టీ



అధ్యక్షులు పల్రెడ్డి రవీందర్ రెడ్డి , పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు లొడంగి గోవర్ధన్... వనపర్తి నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య, స్థానిక నాయకులు తగుల శీను గంట అంజయ్య, సుంకరబోయిన జానయ్య తదితరులు వెంట ఉన్నారు

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, మే :24*

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దీరావత్ రవి నాయక్ డిమాండ్ చేశారు. శనివారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవన్లో టీఆర్జిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులను చైతన్యవంతులుగా తయారు చేసి వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో గిరిజన విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ప్రకారం 25!! ఉచిత సీట్లు ఇచ్చే విధంగా అమలు చేయాలన్నారు. గిరిజన భూములను నూతన వ్యవసాయ పద్ధతిలో ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామవత్ జవహర్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రామవత్ నరేష్ నాయక్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వేగావత్ భాస్కర్ నాయక్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్ ఉద్యోగస్తుల సంఘ నాయకులు చంద్రుడు నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి రమావత్ రాజు నాయక్ చందర్ నాయక్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లాలు నాయక్, రమావత్ రమేష్ నాయక్ వివిధ మండలాధ్యక్షులు దేవేందర్ నాయక్ రమా శ్రీను నాయక్ ప్రమాద రమేష్ నాయక్ నియోజకవర్గ కోశాధికారి ప్రదీప్ నాయక్ నియోజకవర్గ సలహాదారుడు రాములు నాయక్ శివ నాయక్ చిట్టి బాయి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు నరేష్ నాయక్ కిరణ్ నాయక్, లాల్ సింగ్ నాయక్ మునిలాల్ ,హచ్చు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయిక ఆత్మీయ పలకరింపు

*హాలియా, ప్రభాతవార్త, మే 24:*

హాలియా మున్సిపాలిటీలోని పూర్వ నాగార్జున ఉన్నత పాఠశాలలో 1999 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాతికేళ్ల తరువాత ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూలు చల్లుతూ వేదిక పైకి సగౌరవంగా వేదికపైకి సాధారణంగా ఆహ్వానించారు. 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాటి అల్లరి రోజులను గుర్తు చేసుకుంటూ బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. తమ కళ్ళముందే చిన్న మొక్కలుగా ఉన్న విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఎదిగి ఉన్నత స్థాయికి ఎదిగి తను ముందట కనిపిస్తుంటే మనసంత ఆనందంతో నిండిపోయిందని గురువులంతా ముక్తకంఠంతో హర్షం వ్యక్తపరిచారు. మా విద్యార్థులు ఏ



స్థానంలో ఉన్న ఉన్నతంగా రాణించి జీవించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఎ.లింగారెడ్డి,గున్ రెడ్డి కోటి రెడ్డి, పాపిరెడ్డి, సురేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ కరీం, సునీత, పుణ్య వతి, రంజాన్ అలీ, ఆనాటి విద్యార్థులు శీలం చంద్రశేఖర్, చెరుపల్లి సుమన్, అనిల్, నారాయణ రావు, బాలయ్య, వంశీ, ప్రశాంత్ రెడ్డి, విజయలక్ష్మి ్మ, రాధిక, స్వాతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అవసరం మేరకు ఎరువులను వాడాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 24:*

నేలను పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగానే అవసరం మేరకు ఎరువులు వాడాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రమ్య తెలిపారు. శనివారం అనుముల మండలం తిమ్మాపురం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పాలిటెక్నిక్ కంప సాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బృందం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకు రసాయలను వినియోగం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చుని రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చుని అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలను వాడాలని ఆరుతడి పంటలు వేసుకోవాలని వేప గింజల కాషాయం తయారీ వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మహిపాల్ రెడ్డి, స్వాతి, అనిత, కళ్యాణ్, వెంకటేశం, రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

# గుణాత్మక విద్యను అందించాలి

*పెద్దవూర మే 24 ప్రభాతవార్త*



గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలని ఎంఈఓ తరి రాము అన్నారు. శనివారం 5వ రోజు ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి తరి రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి పాఠశాలలో తాగు నీరు.టా యిలెట్స్.ఫ్యాన్స్ ఉండేలా చూడాలని బడి బాటను బాగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శేషు, డిఆర్పి ఇరుమాది పాపిరెడ్డి, బాలు, ఆర్పీలు దేవేందర్, దుర్గాప్రసాద్ ,కృష్ణ, నరసింహ, కుమార్, సంతోష్ జహీరా బేగం,ఉపాధ్యాయులు , సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు .

# క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం

*నిడమనూరు ప్రభాతవార్త మే 24*



నిడమనూరు మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన పసునూరి నాగరాజు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంటే ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటే తమ వంతు సహాయంగా ముందుకు వచ్చిన గుంటుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రూపని కృష్ణయ్య, మహమ్మద్ జానీ పాషా, శిరీషాల యాదగిరి లు 5000/రూపాయలు అందించడం జరిగింది. గ్రామస్తులను కూడా ఆర్థిక సాయం చేయాలని కోరారు.

# వృత్యాంతర శిక్షణ ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు:

*ఎంఈఓ హాలియా, ప్రభాత వార్త, మే 24:*

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యాంతర శిక్షణతో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని విద్యార్థులకు సులువైన పద్ధతిలో బోధించడానికి వీలవుతుందని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. శనివారం అనుముల మండలంలో వృత్తాంతర శిక్షణ ఐదు రోజుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ బోధన అమలు చేయడంలో గల మెలుకువల వల్ల వృత్తి నైపుణ్యాలను, గణిత సామర్థ్యాలను, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అడ్మిషన్లను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు మద్దెల ప్రసాద్, మంచిగంటి మధు, కట్ట మధు, వీరా సింగ్, సైదిరెడ్డి, హర్షవర్ధన్, సంధ్య, భాను, 80 మంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ కు నిరసన



కోదాడ, మే 24, ప్రభాతవార్త

అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్, హత్యాకాండకు నిరసనగా స్థానిక బస్టాండ్ ఎదురుగా వామపక్ష, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో మోడీ ప్రభుత్వం మావోయిస్టులను, ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్లు చేయడం సరైంది కాదన్నారు. మావోయిస్టు పార్టీని లేకుండా చేయాలనే లక్ష్యంతో మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని మసి పూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 పైగా దళ సభ్యులను పోలీసు బలగాలు చుట్టుముట్టి కాల్చి చంపడం అమానుషమన్నారు.. ఈ దేశ ప్రధాని మావోయిస్టులను చంపడను ఆమోదమేనంటూ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా, ప్రధానమంత్రి హోదాలో ఉండి ఎక్స్ లో ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారిని అంతమొందిస్తే ఆ భావజాలం, ఆలోచనలు అంతం అవుతాయి అనుకోవడం మూర్ఖత్వం అన్నారు. ఎన్కౌంటర్ పేర్లతో మావోయిస్టులను ఆదివాసులను కలిసి చంపటం వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, టీపీజేఏసీ కన్వీనర్ ముత్తవరపు రామారావు, జి ఎల్ యన్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సిపిఎం టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐ ఎఫ్ టీ యు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, రమేష్, నాగేశ్వర్ రావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

## స్వామి వారి సేవలకు వెండి చడీలు విరాళం.



.యాదగిరిగుట్ట మే 24 ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జోడు సేవలకు విరాళంగా సుమారు రెండు లక్షల యాభై వేల విలువ గల రెండు వెండి చడీలు ను చింతల వెంకటేశ్వర రెడ్డి దంపతులు విరాళంగా యాదాద్రి ఆలయ డిఈఓ భాస్కర శర్మ ఏఈఓ నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీ నరసింహచార్యులు దంపతులకు ఆశీర్వచనం చేశారు..

# యాదాద్రి లో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట మే 24 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు ఉచిత దర్శనానికి దాదాపు







రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం...యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది...ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి..శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు..ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నటున్నారు..దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది....భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్ స్టాండ్ లో భక్తుల సందడి అధిక సంఖ్యలో నెలకొందిఈ సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామివారిని



## ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి,24మే,ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి గ్రామంలో బొడ్రాయి నాభిశిల తృతీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువకులు, భక్తులు బొడ్రాయి నాభిశిల ప్రాంగణానికి తరలివచ్చి వారి మొక్కులు తీర్చుకున్నారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలమద్య గణపతిపూజ, సర్వ దేవతాహోమం, కలశపూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా భక్తి శ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు, కుంకుమార్చనలు, విశేష పూజలు నిర్వహించారు. నాభిశిల బొడ్రాయిని దర్శించుకున్న ప్రజలు మా గ్రామాన్ని చల్లగాచూడు తల్లి అంటూ తమ మొక్కులు తీర్చుకుంటూ, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. బొడ్రాయి నాభిశిల ప్రాంగణానికి గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. సకల దేవతల ఆశిస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామపెద్దలు ఆకాంక్షిచారు. అనంతరం బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారంరోజు బోనాల కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బొడ్రాయి కమిటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నీలా లక్ష్మయ్య, పసునూరి యుగేందరప్రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్గౌడ్, కేసాని లింగారెడ్డి, ఉట్కూరి వేమన్రెడ్డి, మైలా బుచ్చిరెడ్డి, బూడిద వెంకటయ్య, దాచేపల్లి నరేందర్, ఆకుతోట లక్ష్మినారాయణ, దాచేపల్లి ధనుంజయ, సుధాకర్రెడ్డి, బొడిగె

# ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త

ఆద్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికాంబ శవమాచీదేవుడు విగ్రహ ప్రతిష్టా మహోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నట్లు



తెలిపారు. అనంతరం చౌటుప్పల్కు చెందిన చెరుకు రాకేష్గౌడ్-శ్రీలతల వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్గౌడ్, సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్రెడ్డి, టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, రామాలయం మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్రెడ్డి, తాడూరి పరమేష్, బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి, టి.నర్సింహాగౌడ్, కప్పల శ్రీనివాస్గౌడ్, మహేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వల్లందాసు సతీష్, ఆలయ అధ్యక్షులు బాతరాజు గణేష్, బాతరాజు మహేష్, బాతరాజు దశరథ, శ్రావణ్, యాదయ్య, గోపాల్, ముత్యాలు, స్వామి, వెంకటేశం, గిరి, మల్లేశం, పరమేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడ్‌లకు సముచిత స్థానం: మంత్రి ఉత్తమ్‌కుమార్

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవాలయ నిర్మాణం

మఠంపల్లి. మే 24 ప్రభాతవార్త.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గౌడులకు సముచిత స్థానం కల్పిస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధవ్ ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్



గౌడ్ ఇలా అనేకమందికి కాంగ్రెస్ పార్టీ గౌడులకు ప్రత్యేక స్థానం కల్పించిందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవాలయం దేవాలయ నిర్మాణం శాశ్వతంగా ఉండేలా కృష్ణశిల రాయితో నిర్మించటం ఎంతో గొప్ప విషయం అన్నారు. తాను పుట్టిన గ్రామం తాటిపాములని గ్రామంలో తాటి చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఆ పేరు వచ్చిందని గౌడ్లతో మంచి సత్సంబంధాలు ఉండటం సంతోషం అన్నారు ఆలయ అభివృద్ధికి



ప్రభుత్వం నుండి అవకాశం ఉన్న మేరకు సహకరిస్తానని అన్నారు అనంతరం మహా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎరగాని నాగన్న గౌడ్ నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్ పెండెం శ్రీనివాస్ గౌడ్ ఆ దూరి కిషోర్ రెడ్డి వల్లబ్దాస్ మహేష్ గౌడ్ కాసాని ఎల్లయ్య గౌడ్ తండారుపల్లి వెంకన్న గౌడ్ వల్లపు దాసు జోష్ గౌడ్ తేజ గౌడ్ నరసయ్య గౌడ్ సైదులు గౌడ్ రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నరేష్ గౌడ్ మట్టపల్లి గౌడ్ వెంకన్న గౌడ్ వీరస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త

ఈనెల 4న జరిగే మిర్యాలగూడ మండల మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. శనివారంస్థానిక పార్టీ కార్యాలయంలో మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4న మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని ఎస్ఎస్‌డిఫంక్షన్‌హాల్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలన్నారు. పేద ప్రజల సమస్యలను విస్మరించి రైతు వ్యతిరేక,కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. గ్రామాల్లో మంచినీటిఎద్దడిని నివారించాలని, మిషన్‌భగీరథ



నీళ్లు మూడు రోజులు నిల్వ ఉంటే పురుగులు తయా రవుత న్నాయన్నారు.వెంటనే శుద్ధి చేసిన మంచినీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళితహక్కుల పోరాట జిల్లా కో-కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న,గోగుల యాదగిరి, ఎస్‌కె షమీమ్,బంటు రాజేశ్వరి, బంటు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## 25వ వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం

-25వ వార్డు ఇంచార్జి జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో శనివారం మున్సిపాలిటీ సిబ్బందిప్రత్యేక చర్యలు చేపట్టినట్లు 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకొని కృష్ణకాలనీ, మారం టవర్స్‌ఏరియాలలో ఏపుగా పెరిగిన కంపచెట్ల కొమ్ములను తొలగించినట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం పట్ల వార్డుప్రజలు జానకీరామ్‌రెడ్డికి హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట రాథోడ్ శ్రీనివాస్, దీవ సైదిరెడ్డి, శంకర్, ఉపేందర్‌లున్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త

ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం బలమైన ఉద్యమాలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, గృహలక్ష్మి కింద మహిళలకు ఆర్థిక సహాయం, గ్యాస్‌పై 500లు సబ్సిడీ వెంటనే అమలు చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, రాష్ట్రంలో ప్రజాసమస్యలపై దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. క్షేత్రస్థాయిలోప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు



డబ్బీకార్ మల్లేష్, వన్‌టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి,పాండు, జగదీష్‌చంద్ర, సత్యనారాయణరావు, రామ్మూర్తి, దేశిరాంనాయక్, కోడిరెక్క మల్లయ్య, అరుణ, పాపిరెడ్డి,గోవర్ధనా, కరిమున్నిసాబేగం, రామచంద్ర, బిక్షం, కరీం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కుర్ర కృష్ణకాంత్ నాయక్ ను అభినందించిన డి ఈ ఓ

మిర్యాలగూడ. మే 24 ప్రభావతవార్త




నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు కుర్ర కృష్ణకాంత్ నాయక్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ పార్టిసిపెంట్ గా గుర్తింపు పొందిన కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో విద్యా సామర్థ్యాలను పెంచేలా బోధనలు సాగించాలని డీ ఈ ఓ బిక్షపతి సూచించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, అకాడమిక్ మానిటర్ అధికారి రామచంద్రయ్య, స్టేట్ రిసోర్స్ పర్సన్ కొరివి కృష్ణ, టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు అద్దంకి సునీల్, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ సైదిరెడ్డి, శ్రీనివాస్, వెంకటరాజు, శివ లీల, అమరేందర్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

తుంగతుర్తి. మే 24.ప్రభాత వార్త..

విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి శ్రీధర్ రెడ్డి అన్నారు .శనివారం మండల కేంద్రం లో విత్తనాల ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల నుంచి విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులకు నష్టం జరిగితే నష్టపరిహారం వస్తుందని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని అన్నారు, జిల్లాలో విత్తనాల కొరత లేదని ఎరువులకు కూడా కొరత లేదని అన్నారు యూరియా, డి ఏ పి ఇతర ఎరువులను ఆన్లైన్లో నమోదు చేస్తూ బయో మెట్రిక్ విధానంలో రైతులకు అమ్మాలని సూచించారు. ఎరువులకు, విత్తనాలకు, పెస్టిసైడ్స్ కు ఫెర్టిలైజర్స్ కు ప్రత్యేకమైనటువంటి రిజిస్టర్ లను మెయింటెన్ చేయాలని అన్నారు. నకిలీ విత్తనాలు ఎవరు అమ్మిన లైసెన్స్ రద్దు చేపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఎరువుల ధరలను నోటీసు బోర్డులో ఉంచాలని అన్నారు. బి పి టి పత్తి విత్తనాల ధర 901 రూపాయలు మించి అమ్మ రాదన్నారు. ఎవరైనా పత్తి విత్తనాలు కృత్రిమ కొరత అదేవిధంగా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు .జిల్లాలో ఇప్పటికీ డి.ఏ.పి 25230 మెట్రిక్ టన్నుల నిల్వ ఉందని ,యూరియా 15680 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని అన్నారు.రాబోయే రోజుల్లో బస్తాల్లో వచ్చే ఎరువులు రావని ద్రవ రూపంలో వచ్చే ఎరువులు మాత్రమే అందుబాటులో ఉంటాయని అన్నారు. వరి నాటుకు ముందు రైతులు తప్పనిసరిగా జీలుగులు వేయాలని ప్రస్తుతం జిల్లాలో 1500 క్వింటాల జీలుగులు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఆయనతోపాటు ఇన్చార్జి ఏ డి ఏ బాలకృష్ణ ఉన్నారు.

## చిరు వ్యాపారులకు రాయితీపై రుణాలు ఇవ్వాలి

-జిల్లా అధ్యక్షులు ధనావత్ ప్రకాష్‌నాయక్

మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త



పట్టణంలోని సాగర్ రోడ్డుపై తమ బ్రతుకుదెరువు కోసం చిరు వ్యాపారులకు జీవనోపాధికిరాజీవ్ యువ వికాసం పథకంలో రాయితీపై రుణాలు అందించాలని సేవాలాల్ సేన జిల్లాఅధ్యక్షులు ధనావత్ ప్రకాష్‌నాయక్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ స్థానికసాగర్ రోడ్డు ప్రక్కన జీవనోపాధి కొరకు వాళ్ల వ్యాపారాలు చేసిన చిరు వ్యాపారస్తులను ట్రాఫిక్ నిబంధనల పేరుతోతోపుడు బండ్లు, డబ్బాలు, బడ్డీ కొట్లను తొలగించడం సరైంది కాదన్నారు. వాటి తొలగింపులో ట్రాఫిక్ పోలీసులు చిరు వ్యాపారులపై అనుచితంగా ప్రవర్తించడం, దౌర్జన్యాలు చేయడం శోచనీయమన్నారు. ఆయన వెంట సేనఉపాధ్యక్షులు సచిన్‌నాయక్, సేన నాయకులు రాందాస్‌నాయక్, బాబు, సురేష్, గిరి, వెంకటేష్,లింగానాయక్, దినేష్‌లున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం

సూర్యాపేట టౌన్, మే 24, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం తేవాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వి, అనిల్ సాయిబోలా లు మాట్లాడుతూ పాలకవర్గాలు విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చడంతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్డు అదుపు లేకుండా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థలలో ప్రభుత్వాలు మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో విధిలేని పరిస్థితులలో ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తుంటే లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న దళిత,గిరిజన, బడుగు, బలహీన పేద విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని, విద్య హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, రాష్ట్రంలో సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలల మూసివేతలను విరమించుకోవాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను




బలోపేతం చేసి రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30!! నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ,నరేందర్,ఎర్ర అఖిల్ కుమార్, కర్క గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వి.వెంకటేష్, సురేష్,రాష్ట్ర కమిటీ సభ్యులు అజయ్, అంగిడి కుమార్, నరేష్, చైతన్య, మధు, సీతారాం, నరేందర్, లక్ష్మణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది



హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త : ప్రజా ఉద్యమాలతో నిత్యం ప్రజల వెంట నడిచిన చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటే శ్వర్లు అన్నారు. కామ్రేడ్ నల్ల మల గిరిప్రసాద్ 29వ వర్ధంతిని హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎంతో చరిత్ర ఉన్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దళ కమాండర్ గా పనిచే సిన కామ్రేడ్ గిరి ప్రసాద్ చేసిన ఉద్య మాలు,పోరాటాలను వివరించి కొని యాడారు. దేశంలో పేద ధనిక ఆర్థిక అంతరాలను తగ్గించడం లో పేద రైతుల కార్మికులకు హక్కులు సాధించే క్రమం లో కమ్యూనిస్టుల పాత్ర మరువ లేనిదని తెలిపారు. ఆనాటి తరం నిస్వార్థ కమ్యూనిస్టుల ప్రాణాల త్యా గాల ఫలితమే నేటి తరం సామాన్య లు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం పొందుతు న్నారన్నారు. ఆనాటి నాయకుల ఆదర్శాల పోరాటాల స్ఫూర్తితో నేటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మా దం, ప్రైవేటీ కరణ విధానాలపై సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, సోమ గాని కృష్ణ, యల్లావుల రమేష్, జక్కు ల శ్రీనివాస్, జడ వెంకన్న, మామిడి వెంకయ్య, సుందరి పద్మ, యల్లావుల ఉమ, చెన్నగాని సైదులు, చక్రాల స్టాలి న్, మామి డి నరసయ్య, యల్లావుల సురేందర్, మీసాల గాంధీ, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మెరుగైన బోధన చేయాలి



నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త

విద్యార్థులకు మెరుగైన బోధన చేయాలని మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి కోరారు, నేరేడుచర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులుగా నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వృత్యంతర ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అందరికి బోధనా పద్ధతులు తరగతి గదిలో నిర్వహించవలసిన కృత్యాలపై ఎఫ్ ఎల్ ఎన్ సోపానాలు కనీస అభ్యసన సామర్థ్యాలు తరగతి గదిలో నిర్వహణపై ఉపాధ్యాయులకు వివరించారు, ఇవి తరగతులలో విద్యార్థులకు అన్ని రకాల సామర్థ్యాలు కలిగి ఉండేటట్టు బోధించాలని సూచించారు,నేరేడుచర్ల ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆర్పీలు వై సత్యనారాయణ రెడ్డి , పి శ్రీధర్, మూలగుండ్ల వెంకటరెడ్డి , షఫీ, రవీందర్ రెడ్డి, ఆర్ శ్రీనయ్యఖి కృష్ణారెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల మోసాలకు గురికావద్దు

నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ సైబర్ మోసగాళ్ల మోసాలకు గురికావద్దని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ అన్నారు ఆయన శనివారం నేరడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకుషీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన, పోలీసు కళాభృందంతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ జిల్లా ఎస్ పి కేనరసింహఅధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఖాతా ఏటీఎంకార్డ్ వివరాలు ఓటిపివివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు



ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అని సూచించారుసైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు వే ధిం పు ల పై 100 కు స మా చా రం అందించాలన్నారు,ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలన్నారు,యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దని అన్నారు పేర్కొన్నారుఅనంతరం పోలీసు కళబృందం చే సాంస్కృతిక, పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి పి. సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, కృష్ణా రెడ్డి, వెంకట్ రెడ్డి,షఫీ, రవీందర్ రెడ్డి,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, నాగార్జున, చారి, క్రిష్ణ , గురులింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజా పోరాటాలే సిపిఐ లక్ష్యం



గరిడేపల్లి, మే 24, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పనిచేస్తుందని సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు లక్ష ్యంగా దాని అనుబంధ సంఘాలు పనిచేస్తున్నట్లు ఏఐవైఎఫ్ అధ్యక్షులు పంగసైదులు అన్నారు. మండలంలోని గానుగ బండ గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్యను ఏఐవైఎఫ్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటిని పరిష్కరించే దిశగా నూతన కార్యదర్శి చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. కమ్యూనిస్టు నాయకులైన అప్పయ్య రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ చేసిన పనులను ప్రజలకు తెలియజేస్తూ అభ్యర్థులను గెలిపించుకునేందుకు యువత కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో యువత పార్టీని బలోపేతం చేసేందుకు పనిచేయాలని పిలుపునిచ్చారు. గానుగబండ సర్పంచి అభ్యర్థిగా మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య ను గెలిపించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కార్యదర్శి మెండ లింగరాజు తో పాటు పలువురు ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కార్యవర్గం ఎంపిక.

.. రాజాపేట మే 24 ప్రభాతవా ర్త

రాజాపేట లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలో అధ్యక్షులు చిన్నం వెంకటరమణ అధ్యక్షతన శనివారం రాత్రి డైరెక్టర్స్ సమావేశమై పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజాపేట కమిటీ అధ్యక్షులు గా చిన్నం వెంకటరమణ, ఉపాధ్యక్షులు గా ఆడెపు రాజు, బిర్రు బాలకిషన్, ప్రధాన కార్యదర్శిగా గొట్టిపాముల సాయికృష్ణ, సహాయ కార్యదర్శిలుగా బల్ల కృష్ణ, గర్దాసు శ్రీశైలం, కోశాధికారిగా చుంచు నారాయణ, కార్యవర్గ సభ్యులుగా స్వర్గం బాలకిషన్, పొట్టబత్తిని వెంకటేశం, పెంట రమేష్ లను ఏకగ్రీవంగా

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం.




చిట్యాల, మే 24 ప్రభాతవార్త

పాఠశాలలో చదువుతూ పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలను, జ్ఞాపికలను అందజేయడం హర్షించదగిన విషయమని చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలంలోని జెడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించటంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపికల అందజేత కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ లు గా క్లబ్ సభ్యులు పాటి మాదవరెడ్డి. కమ్మంపాటి సతీష్. మునుగోటి స్వామి, రేగులగడ్డ నర్సింహ్మాగౌడ్ వ్యవహరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీంధర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పంతంగి కరుణాకర్ గౌడ్, పొన్నం లక్ష ్మయ్యగౌడ్, వరకాంతం భాస్కర్ రెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్ , రంగా వెంకన్న, మేడిశెట్టి శ్రవణ్ పాల్గొన్నారు.



## ప్రారంభానికి సిద్ధమైన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం

గరిడేపల్లి, మే 24, ప్రభాతవార్త



:జిల్లాలోని అతిపెద్ద గ్రామపంచాయతీలలో ఒకటిగా గుర్తింపు ఉన్న గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనం ప్రారంభానికి సిద్ధమైంది. అత్యాధునిక హంగులతో ఈ కార్యాలయ భవనం తీర్చిదిద్దబడింది. గతంలో ఉన్న పంచాయతీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించారు. తాజా మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి పనిచేసిన కాలంలో గత ఏడాది ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం నుంచి మంజూరైన 20 లక్షల రూపాయల తో ఈ భవనాన్ని నిర్మించారు. అన్ని పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధం కావడంతో శనివారం తాజా మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవన నిర్మాణ విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పూర్తి న్యాయంతో నిర్మాణం జరిపినట్లు ఆమె తెలిపారు. అన్ని రంగులతో అత్యాధునిక వసతులతో కార్యాలయ భవనాన్ని నిర్మించారని ఈ నిర్మాణానికి సహకరించిన గ్రామ యువతకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందిపాటి సైదులు, అనంత చంద్రయ్య, చందా సైదిరెడ్డి, నాగిరెడ్డి, అలుగుబెల్లి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమ పై చర్య తీసుకోవాలి

వినతి చిట్యాల, మే 24, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ చిట్యాల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కృష్ణ నాయక్ కు వినతి పత్రం అందచేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల ఎం పి ఎల్ పరిశ్రమ ద్వారా వెదజల్లుతున్న విష వాయువుల వల్ల స్థానిక ప్రజానికము ఇబ్బందులకు గురవుతున్నారని, సిపిఐ చిట్యాలమండల కార్యదర్శి ఎండి అక్బర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిట్యాల మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, మండల కార్యవర్గ సభ్యులు దేశ గాని బాలరాజు, నర్రా శేఖర్ రెడ్డి, గుండాల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలోని అంశాలను తరగతి గదిలో అమలు చేయాలి



రాజాపేట మే 24 (ప్రభాతవార్త)

శిక్షణలోని అంశాలను తరగతి గదిలో అమలుచేసి ప్రభుత్వ ఉద్దేశాలు, విద్యార్థి లక్ష్యాలు నెరవేర్చాలని, అక్షర సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులంతా కంకణ బద్దులు కావాలని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. శనివారం ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు పిల్లల మనస్తత్వం గుర్తెరిగి వారి స్థాయికి తగినట్లు బోధించాలని, పాఠ్యపుస్తకాల తాత్వికత అర్థంచేసుకొని బోధనభ్యసన కార్యక్రమాలు నిబద్ధతతో నిర్వహించాలన్నారు. రిసోర్స్ టీచర్లు తెలుగు బోధన మెలకువలను వివరించారు. బోధనోపకారణాలను విరివిగా ఉపయోగించాలని కోరారు. పాఠాలలోని మెలకువలు గుర్తెరిగి పిల్లలకు వివరించాలన్నారు పఠనము లేఖనం, మూల్యాంకన ప్రగతి నమోదులద్వారా పిల్లలకు అభ్యాసన సమర్ధ్యల సాధన విషయాలు తరగతి లో చేపట్టే భోదనోపకరణాలు పై శిక్షణ జరిగింది. గణితోపకరణాలు, పాఠ్య పుస్తకాల, సాంస్కృతిక నేపద్యాలపై మెలకువలపై శిక్షణ జరిగింది. రిసోర్స్ పర్సన్స్ గా నమిల భరత్ కుమార్ గౌడ్, కరుణాకర్, భాస్కర్, మహేందర్, సరిత నరేష్, రాజ రాజేశ్వరి,లు శిక్షణ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాంనర్సయ్య, వంశీధర్, స్వరూప, అమృత, సత్తిరెడ్డి, నర్సింహులు ఉదయ్ కుమార్, ఉమా, కనకయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ నమిల భారత్ కుమార్ గౌడ్ ఇతరులను చేనేత శాలువాలతో సత్కరించారు. ఐదు రోజుల శిక్షణ ఉల్లాసంగా గడిచిందని విద్యా బోధనకు పూర్తిగా దోహదపడుతుందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన ఎంఈఓ చందా రమేష్, రిసోర్స్ పర్సన్ లకు కృతజ్ఞతలు చెప్పారు.

## బీరప్ప జాతరకు రావాలని సిఐ కి ఆహ్వానం

రాజాపేట మే 24 (ప్రభాతవార్త)



రాజాపేట మండలం చల్లూరు గ్రామం గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో అతి పెద్దగా జరిగే పెద్ద పండుగ శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరతి, సౌదలమ్మ కళ్యాణ మహోత్సవానికి యాదగిరిగుట్ట రూరల్ సిఐ శంకర్ ని, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ లను శనివారం నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. చల్లూరు కురుమ సంఘం పెద్దమనుషులు మీస బాలయ్య, మీస కిష్టయ్య, రాజపేట మండల్ జనరల్ సెక్రెటరీ బింగి కరుణాకర్, గౌరవాధ్యక్షులు మీస బాలములయ్య, కురుమ సంఘం కమిటీ అధ్యక్షులు చెట్కూరి కుమార్,సభ్యులు చేట్కూరి యాదగిరి, గుమ్ముల నాగులు లు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



మోటకొండూర్ మే 24 (ప్రభాత వార్త)

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్నెల్లల సంజీవరెడ్డి అన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని చందేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లేపల్లి ఐలయ్య కుమార్తె బొల్లేపల్లి వసంత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వసంత చిత్ర పటానికి య్నెల్లల సంజీవరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నెమ్మాని సుబ్రహ్మణ్యం, సూదగాని ఆంజనేయులు, గంగరాజు సాగర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ. నాయకులు ,పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి



రాజపేట, మే 24 (ప్రభాతవార్త)

రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామంలో శనివారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంజ హేమలత అధ్యక్షతతో గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని గతంలో ఇంటి స్థలాల కోసమని ఇచ్చిన భూమిని నిరుపేదలకు ఇవ్వాలని కోరుతూసీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ళ లింగం, ఇంజ నర్సయ్య ,ఇంజ బాబు,సాయి గ్రామ శాఖ కార్యదర్శి ప్రశాంత్, మహేష్,అయిలయ్య, మాదాపూర్,అండాలు, కిష్టమ్మ,తలుపులు పాల్గొన్నారు.

## కాల్వపల్లి లో మురికి కాల్వల నిర్వహణలోపం వల్ల ప్రజల ఇక్కట్లు

రాజాపేట మే 24 (ప్రభాతవార్త)



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారి నిర్లక్ష్యంతో మురికి కాలువలు అధ్వానంగా ఉన్నాయి. గతంలో అనేక మార్లు వారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ స్పందించడం లేదని దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. స్వామి ఇంటి దగ్గర ఉన్న మోటారు పైపులు నీటిలో పాడైపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇది లైట్లు లేక ఆరో వార్డులోని ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని కల్వపల్లి గ్రామం పై అధికారుల చిన్న చూపు అర్థం కావడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు.

## మండలాన్ని ఆకస్మికంగా





## సందర్శించిన జెడ్పి సీఈవో

రాజాపేట మే 24 (ప్రభాతవార్త)

జిల్లా పరిషత్ ముఖ్యకారణ నిర్వహణ అధికారిణి శోభారాణి శనివారం రాజపేట మండలాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి, రాజీవ్ యువ వికాస్ పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకుని ప్రశంసించారు. ఇంకుడు గుంతలు, ఊరు చివర గుంతలు వివిధ పథకాలపై చర్చించారు. వైకుంఠ దామాలలో కోన కార్పస్ చెట్లను తీసివేయ వద్దని చెప్పారు. అనంతరం ఇందిరమ్మ పథకం పైలెట్ గ్రామం అయిన బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి ఇల్లు తొందరగా పూర్తి చేయాలని కోరారు. మొదటగా ఇండ్ల నిర్మాణాన్ని మొదలుపెట్టిన వారికి మొక్కలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి

ఆలేరు మే 24 (ప్రభాతవార్త)

దేశభద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆపరేషన్ సింధూర్ తో శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన భారత వీర జవాన్ల విజయానికి సంఘీభావంగా త్యాగాలకు గౌరవం తెలియజేయడానికి తెలంగాణ ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు సందీప్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున వివేకానంద విగ్రహం నుండి దుర్గామాత ఆలయం వరకు తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని, భారత త్రివిధ దళాల గౌరవ వందనం చేద్దామని కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి

# యాదగిరి గుట్ట వార్త

## శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ ఉత్సవాలు ప్రారంభం



తుర్కపల్లి, మే 24 (ప్రభాత వార్త)

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ సర్వ శక్తి స్వరూపిణి మాత ఆలయ 29వ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం మేలుకొలుపు, సుప్రభాత సేవ, గ్రామదేవతల పూజా కార్యక్రమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, హారతి, కలశ స్థాపన, మంట పారాధన ,హారతి, నిరాజనసేవ, భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈనెల 25న ఉదయం మేలుకొలుపు, స్థాపిత దేవత పూజలు, నవ శతి చండీ హోమం, అనంతరం మధ్యాహ్నం 11 గంటలకు శ్రీ సర్వ శక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం, ఒడి బియ్యం సమర్పణ అనంతరం ఒగ్గు పూజారులచే ఊరేగింపు అమ్మ వారి పల్లకి సేవ, రాత్రి సాంస్కృతిక భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీమాతా ధార్మిక సేవా సమితి ధర్మకర్త తొలిచుక్క మాధవి శ్యామ్ కుమార్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## బొడ్రాయి, దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి, మే 24 (ప్రభాతవార్త)



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో బొడ్రాయి, దుర్గమ్మ పండుగ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిలో భాగంగా గ్రామ దేవతల పండుగలు చాలా ప్రత్యేకంగా భక్తి శ్రద్దలతో జరుపుకుంటారని అన్నారు. గ్రామ ప్రజలపై దుర్గమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో గడపాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పుల మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మధు

తుర్కపల్లి, మే 24 (ప్రభాతవార్త)



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామపంచాయతీ కార్యదర్శిగా మధు కు గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాస్ శనివారం బాధ్యతలను అప్పగించారు. గత మూడున్నర సంవత్సరాలుగా వాసాలమర్రి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసే బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామానికి బదిలీ కావడంతో తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మధు వాసాలమర్రి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కారోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు

# గ్రామపాలన అధికారి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) గ్రామపాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామపాలన అధికారి పరీక్షలకు సూర్యాపేట జిల్లాలో 193 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ గర్ల్స్ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ డివిజనల్ నోడల్ అధికారిగా ఈ పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షకేంద్రాలకు సెల్ ఫోన్లు, చేతిగడియారాలను అనుమతి లేదు అన్నారు .అభ్యర్థులు పరీక్షకి వచ్చేటప్పుడు 2 పాస్ ఫొటోలు,ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్,డిపార్ట్ మెంట్ ఎంప్లాయిమెంట్ కార్డ్ లలో ఎదో ఒక్క గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను తీసుకొని రావాలని సూచించారు.ఉదయం 10గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించరని తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బియన్ యస్ యస్ సెక్షన్అమలుచేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

## 108 సూర్య నమస్కారాలు 108 నిమిషములకు గిన్నిస్ బుక్ లో చోటు

సూర్యాపేట టౌన్, మే 24, ప్రభాత వార్త


:ఇటీవల అరకులో నిర్వహించిన 108 సూర్య నమస్కారాలు 108 నిమిషాల్లో చేసిన కార్యక్రమానికి గిన్నిస్ బుక్ లో చోటు లభించిందని ఇండియన్ యోగ అసోసియేషన్ కన్వీనర్, యోగాచార్యులు పతంజలి శ్రీనివాస్ తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల యోగా చైతన్య యాత్రలో భాగంగా శనివారం ఉదయం హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం లో జరుగుతున్న యోగ కార్యక్రమంలో వారు పాల్గొని సాధకులతో మాట్లాడారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరి యోగా చేయాలని సాధకులకు తెలిపారు. గ్యాస్ ట్రబుల్, జీవనశైలి, త్రాగే నీరు, వివిధ రోగాలను సాధకుల వివరించారు. అరకులో జరిగిన సూర్య నమస్కారాల కార్యక్రమంలో 21,850 గిరిజన విద్యార్థులు పాల్గొన్నారనీ, దీంతో ప్రపంచ రికార్డు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గిన్నిస్ బుక్ లో చోటు లభించడంతో సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ మండలి సాధకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాధకులు శ్రీపాద భాస్కరాచారి, వేల్పుల సుధాకర్ గోరంట్ల శ్రీనివాస్, పద్మ ,మధు ,మాధవి బాణాల శ్రీనివాస్, కె ఎస్ రావు మురళీకృష్ణ, జ్యోతి, లింగయ్య, శ్రీనాథ్, చంద్రశేఖర్, సైదులు, సరిత తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ ప్రవేశ పరిక్ష ఫలితాలలో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థినికి స్టేట్ 1st ర్యాంకు

సూర్యాపేట టౌన్, మే 24,ప్రభాతవార్త:

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సిటి టాలెంట్ స్కూల్ విద్యార్థిని జి.శ్రీజ రాష్ట్ర స్థాయిలో 1 వ ర్యాంకు సాధించిందని స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ మురళి లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీజ ఎంపిసి మరియు ఎంబైపిసిలో 120 మార్కులకు గాను 120 మార్కులు సాధించిందని తెలిపారు. బి. ప్రణవి రాష్ట్ర స్థాయిలో ఎంపిసిలో 9 వ ర్యాంకు, ఎంబైపిసి లో 32 వ ర్యాంకు సాధించిందన్నారు. సాయి సృజన ఎంపిసి లో 17వ ర్యాంకు, ఎంబైపిసిలో 9 వ ర్యాంకు సాధించిందని, ప్రజ్ఞారెడ్డి ఎంపిసి లో 19వ ర్యాంకు, ఎంబైపిసిలో 20 వ ర్యాంకు సాధించిందని అన్నారు. న్యూ విజన్ స్కూల్ విద్యార్థి యస్మిన్ ఎంపిసి లో 34 వ ర్యాంకు, ఎంబైపిసిలో 46 వ ర్యాంకు సాధించాడని తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులు 100 లోపు తొమ్మిది ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు,విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుకృతా రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి మే 24 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి 200 మందికి అన్నదానం చేయడం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి గ్రామస్థాయి నుంచి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూయించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల దానయ్య, దుప్పెల్లి అబ్బాస్,రాపాక సోమేష్,కన్నబోయిన మల్లయ్య,తిరుమని యాదగిరి, నాయిని కృష్ణ,బొడ్డు బాలకృష్ణ,రాము గౌడ్,చింతకాయల సుధాకర్,సోమని బిక్షం,కందుకూరి కుమారస్వామి,బాకీ రమేష్,ఏనుగుల వెంకన్న,భాస్కర్ నాయక్,ద్రోణతరబోయిన నాగరాజు గోపాల్దాస్ రాజు, సోమయ్య, సహదేవ్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంల యాకన్న,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమరావు వెంకటేష్,యువజన కాంగ్రెస్ నాయకులు ఉడుగు రోహిత్,కందుకూరి సంతోష్,గద్దల అనుదీప్,దొంతరబోయిన గణేష్,కందుకూరి వంశీ,కంబాల రాకేష్,కొమ్ము ప్రవీణ్,ఎర్ర నరేష్,రషీద్ ఖాన్,చందు గౌడ్, బోనగిరి యశ్వంత్ గోపాల్ దాస్ సోమేష్, శెట్టి క్రాంతి,ద్రావిడ్,బన్నీ,అభి శశాంక్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## ప్రభుత్వ పాఠశాలలో తన బాబుని చేర్పించిన ఉపాధ్యాయిని

.తిరుమలగిరి మే 24 ప్రభాతవార్త.



ప్రాథమిక పాఠశాల ఎక్స్ రోడ్ వెలిశాల నందు ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న దొంగరి ప్రశాంతి తన బాబుని ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి నందు చేర్పించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుల పట్ల సంపూర్ణ నమ్మకం ఉందని , అన్ని వసతులు ఉన్నాయని నాణ్యమైన విద్య అందిస్తారనే నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని ప్రశాంతి తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో తల్లిదండ్రులు హరీష్ ప్రశాంతి పట్ల మండల విద్యాధికారి ఐ.శాంతయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డి గారు ఉపాధ్యాయ బృందం సిహెచ్. కవిత , కె. సత్యనారాయణ రెడ్డి , ఎన్ వెంకట్రామనర్సయ్య , బి సౌమ్యబాయి , టి. గిరి మరియు జి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

తిరుమలగిరి మే 24 ప్రభావత వార్త

తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి కొడకండ్ల మండలం కడగుట్ట తండా వరకు మూడు కిలోమీటర్ల మేర చేపట్టినటువంటి రోడ్డు నిర్మాణ పనులు అకాలంగా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్నడంతో ఇటు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, అటు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా, రోడ్డు గుంతల మయంగా ఉన్నది. కావున వెంటనే సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని రైతులు వేడుకుంటున్నారు. రైతులు తిపిరాల సోమయ్య, ధరావత్ అమీన్ , ధరావత్ ఉపేందర్, ధరావత్ రవి లు పాల్గొన్నారు

## చెరువు కట్టకు వెళ్లేదారి భూమి సర్వే

మద్దిరాల /మే 23 ప్రభాత వార్త:



గత 100 సంవత్సరాలనుండి చెరువుగట్టుకు వెళ్లే దారి చెరువు కాలువ వెంబడి ఉండగా అది రాను రాను కను మరుగు కావడంతో గ్రామం నుంచి మహిళలు బతుకమ్మలు కాలువ వెంబడి తీసుకువెళ్లి బతుకమ్మలను చెరువులో వదిలే వారిని రైతులు వ్యవసాయానికి ఎడ్లబండ్లను ఆ కాలు వెంబడే తీసుకుని ధాన్యం తీసుకువచ్చే వారని కోరాడి వేసుకుని వెళ్లేవారని టిపిసిసి అధికార ప్రతినిధిఅనేపర్తి జ్ఞాన సుందర్ కలెక్టర్కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామం నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని సర్వేయర్ శైలజ హద్దులను పరిశీలించి నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వహీద్ మాజీ ఉపసర్పంచ్ తిరుమలేష్ అంగిరేకుల వెంకన్న ఉబ్బని జాను ఉబ్బని రవికుమార్ వెలుగు అంజయ్య పూజల లక్ష్మయ్య బిక్షన్ సాబ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# 26బీసీ కులాలను తిరిగి చేర్చే విషయాన్ని బీసీ కమిషన్ పునరాలోచించాలి

## -జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించడం జరిగిందని కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయంపై నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా ఆమోదించినటువంటి రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 138 కులాలు సామాజిక వర్గాలు ఉన్నాయని అన్నారు. అయితే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం(2014లోని 6వ కేంద్ర చట్టం)కింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని వో.ఎంఎస్ నెంబర్ 3, 2014 ద్వారా తెలంగాణ రాష్ట్రం కోసం 112 కులాల సామాజిక వర్గాల జాబితాను వెనుకబడిన తరగతులగా స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నటువంటి 26 కులాలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షులు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వచ్చిన అవకాశం ఉపయోగించుకోవాలి

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నతులుగా ఎదుగాలని, క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కోరికను తీర్చాలని అన్నారు. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించిందని ఉపాధ్యాయులు విద్యార్థులను చక్కగా చదివించి ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంఇవో సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 601/1/1 గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులను శనివారం తెల్లవారు జామున సుమారు 3.35నిమిషాలకు కాకతీయ నగర్ గ్రామానికి చెందిన భూస్వామి బైరబోయిన వెంకటయ్య, తండ్రి బాలయ్య మరియు తన కుమారులు విజయ్, రాంప్రసాద్, బాలకిషన్ మరియు గుర్తు తెలియని వ్యక్తులు నలుగురు వ్యక్తులు మహేంద్ర టియు 300 కారులో గుడిసె వాసుల మీద దాడి చేయడానికి మరణాయుధాలతో వచ్చారన్నారు. వారిని గుడిసెలో నివాసం ఉంటున్న ఒక మహిళా మాసి గట్టిగా అరవగా గుడిసెలో నివాసం ఉంటున్న వారు అందరూ లేసేసరికి అక్కడినుండి కారులో పారిపోవడం జరిగిందన్నారు. గతంలో కూడా ఒకసారి మరణ ఆయుధాలతో దాడి చేసి గుడిసెలను కాలబెట్టిన ఘటనలో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసు ఉన్న వారిలో మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికైనా మాకు రక్షణ కల్పించి అర్ధరాత్రి మాపై దాడికి ప్రయత్నం చేసిన వారిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, మే 24, ప్రభాతవార్త



ఒక నెలలో సంపాదించిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని సమితి అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ అన్నారు. మండల కేంద్రం పరమేశ్వర పురుషుల పొదుపు సంఘం 14వ వార్షిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులకు వెళ్లి డబ్బులు తీసుకోకుండా పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. పురుషుల సంఘాన్ని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బట్టు బక్కయ్య, ఉపాధ్యక్షులు పులి బిక్షపతి, పాలకవర్గం గ్రై.మోహన్, బూరుగు అశోక్, జక్కుల రాజమౌళి, పాత రాజేందర్, యాదగిరి కర్ణాకర్, మోటం సురేష్, కూస రమేష్, జక్కుల శ్యామ్, సహకార సంఘం డీఈవో నవీన్, దుగ్గొండి పరమేశ్వరపురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగ జక్కుల రాజమౌళి, కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పులి బిక్షపతిని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సమితి అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్, నవీన్ ఆధ్వర్యంలో కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతానన్నారు. పురుషుల సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

# బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త

బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో శనివారంతో వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ హాజరయ్యారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు వివిధ రంగాలలో శిక్షణ పొందడానికి ఇంకా పిల్లలు మొబైల్ ఫోన్స్ తదితర వాటికి దూరంగా ఉండడానికి వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం



ఏప్రిల్ 29 నుండి మే 25 వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ట్రెజరర్ మాట్లాడుతూ భగవద్గీత నేర్చుకోవడం వలన విద్యార్థులు విలువలతో కూడిన వ్యక్తిత్వమును పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ చేతుల మీదుగా బహుమతులు మరియు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, ఏవో సురేష్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువ వికాసం పథకాన్ని అమలు చేయాలి

నల్లబెల్లి, మే 24, ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు నిరుద్యోగులకు ఆర్థిక అభివృద్ధి కోసం ప్రకటించిన రాజీవ్‌యువ వికాసం పథకాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన యువతీ యువకులు అమలు చేయాలని బిఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారామ్ అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చింతకింది కుమారస్వామి, చీకటి ప్రకాష్ పాండవుల రాంబాబు, నాగెల్లి శ్రీనివాస్, వైనాల వీరస్వామి, మాటూరి హరీష్, బూస కుమారస్వామి, తదితరులతో కలిసి రాజారావు మాట్లాడారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు పేద, మధ్యతరగతి యువతి యువకులంతా బ్యాంకులు బ్యాంకులలో అకౌంట్లు ఓపెన్ చేసి మనీ ట్రాన్సాక్షన్ చేయడం అందరికీ సాధ్యం కాని పని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పే దానికి బ్యాంకు మేనేజర్లు చేసే దానికి పొంతన లేదన్నారు. ఎలాంటి సిబిల్ స్కోరు లేకుండానే ఎంపికైన యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింప చేస్తామని డిప్యూటి సీఎం ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, అంటున్నప్పటికి బ్యాంకు మేనేజర్లు ఇది విరుద్ధంగా చెప్పటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ అంశానికి సంబంధించి ఒక జీవోను విడుదల చేయాలని బ్యాంకు అధికారులతో చర్చించాలని ప్రభుత్వానికి రాజారాం విజ్ఞప్తి చేశారు. లేనియెడ బ్యాంకులో అకౌంట్ల ద్వారా మనీ ట్రాంజెక్షన్ చేసుకుంటూ సిబిల్ స్కోరు పరిధిలో ఉన్న వాళ్లు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్దిపొందే అవకాశాలు ఉన్నాయని ఎలాంటి సిబిల్ స్కోరు లేని పేద మధ్యతరగతి యువతీ యువకులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపైన స్పష్టమైన హామి ఇస్తూ జీవో విడుదల చేయాలని అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మే 24, ప్రభాతవార్త

మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన యాట రవి అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు కన్నయ్య, గొట్టికొప్పుల నర్సింహస్వామి, ఆశాల ఐలయ్య, ఆశాల అశోక్, కోటి, హింగ్లె రవీందర్, రంపీస చిరంజీవిరావు, సోమిడి బిక్షపతి, సత్యం, పొన్నం శివ, పొన్నం వేణు, పొన్నం శ్రావణ్, తిరుపతి, ఒలిగె సురేష్, మాదారపు రాజేష్, మంద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సిందూర్ విజయం గర్వించదగినది

తొర్రూర్ మే 24, ప్రభాతవార్త

ఆపరేషన్ సిందూర్ విజయం గర్వించదగనదని బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని భారత త్రివిధ దళాల కు వందనం చేస్తూ శనివారం తొర్రూరు పట్టణంలో.స్థానిక రామకృష్ణ థియేటర్ నుండి వెంకటేశ్వర్లు థియేటర్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మారావు మాట్లాడుతూ పెహల్గాంవ్ వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒక్క రాత్రి లో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ద్వంసం చేయడం జరిగింది అని, సుమారు వంద మంది ఉగ్రవాదుల ను అంతమొందించారని,



ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ భారత్ పై దాడికి యత్నిస్తే వెంటనే వారి మిసైళ్ళను మన త్రివిధ దళాల డ్రోన్ లు,క్షి పణులతో కూల్చివేశారని , తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసి , ఉగ్రవాదం,పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో తప్ప మరే విషయం లో చర్చలు లేవంటూ గట్టి హెచ్చరికలు చేశారు అని, పహెల్గాం లో భారత మహిళల సింధూరం చెరిపేసిన ఉగ్రవాదుల ను అంతం చేయడానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ సైన్యంతో వీరోచిత పోరాటం చేసిన భారత సైన్యానికి సంఘీభావం గాలి నిర్వహించ డం అభినందనీయమని అన్నారు. సొద రమేష్,లేగా రాం మోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్,గాదె రాంబాబు,కర్ర శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, భాస్కర్ నాయక్, యాకాంభరం, జంజిరాల నాగరాజు, దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ,యాకయ్య,గంధం రాజు ,భరత్,రవి, విష్ణు, తదతరులు పాల్గొన్నారు.

## నూతన ఎరువుల షాపు ప్రారంభం

ప్రభాతవార్త ఇనుగుర్తి మే 23



మండల కేంద్రంలో చిన్న బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీడ్స్, పురుగు మందులు ఎరువుల పవనపుత్ర ఆగ్రో ఏజెన్సీస్ షాపును కేసముద్రం ఏఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ భూక్య మహేందర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలోనీ రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే సలహాలు, సూచనలు ఇస్తూ పంట దిగుబడికి ప్రోత్సహిస్తూ అనేకమంది రైతన్నల సలహాలతో మండలంలోని అన్నదాతలు దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని రకాల మల్టీ నేషనల్ కంపనీల సీడ్స్, పురుగుమందులు,ఎరువులతో షాప్ నీ ఏర్పాటు చేయడం జరిగిందని రైతుల వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్ ,గ్రామ పార్టీ అధ్యక్షులుగంజి రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, చిన్నాల కట్టయ్య, ఏం సి డైరెక్టర్ కొట్టం రాము, షాపు యజమాని వల్లంల మురళి, రైతులు :తోట రవి, జడల సదానందం,.అశోక్ రెడ్డి, నూకల యాకన్న, పెరుమండ్లశంకర్, ఇస్లావాత్ చంద్,మాహంకలి రాము ,సుధీర్, కోలిపాక నారాయణ, పరుపాటి రాములు, యాకన్న ,కొంత ప్రభాకర్, పరుపాటిదేవేందర్, యాకుబ్ రెడ్డి, బేతమల చంద్రయ్య, గాద్దులరాజాలు,రజిని, భూక్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మసకబారుతున్న గురుకులాల ప్రతిష్ట కాలేజీలో మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

నర్సింహులపేట,మే 24, ప్రభాతవార్త



కార్పోరేట్ కళాశాలల వ్యాపారం పెంచడానికే రాష్ట్రంలో ఉన్న 12 గురుకుల జూనియర్ కళాశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని భాజపా రాష్ట్ర నాయకుడు అన్నావజ్జుల సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత గురుకులాలను నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందని అందులో భాగంగానే 105 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందన్నారు.వాటిలో 58 సమీకృత గురుకులాల నిర్మాణం కోసం 662 కోట్లు మంజూరు చేస్తూ రెండేళ్లలో వాటిని పూర్తిచేయాలనే లక్ష్యంగా నిర్దేశించుకుంటూనే ఇంకోవైపు రాష్ట్రంలో గతంలో ఉన్న 12 ఎస్సీ గురుకులాలను మూసివేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. గత ప్రభుత్వం 293 నుంచి 1023 కు పెంచినా వాటిలో 662 గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని,మౌలిక వసతుల సమస్య ఇతర కారణాలతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదని..సొంత భవనాలు నిర్మించి వసతులు మెరుగుపరచాల్సిన ప్రస్తుత ప్రభుత్వం ఆ కాలేజీలను మూసివేయాలన్న నిర్ణయం తీసుకోవడం గమనర్హం అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను దూరం చేయడమేనని విమర్శించారు. తక్షణమే జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే24,ప్రభాతవార్త:



గిరిజన హక్కుల సాధనకై వచ్చే జూన్ నెల 6వ తేదీన ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని ఎల్హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ కోరారు. శనివారం స్థానిక వినాయకతండాలో సంబందిత గొడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 8న ఖమ్మంలోని ఫెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా ఐఎంఏ హాలులో ఉదయం 11గంటలకు సభ జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులకు సంబందించిన జాబ్‌క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీచేయాలని, నిరుద్యోగుల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని తదితర డిమాండ్‌ల సాధనకై నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సభకు మేధావులు, విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజినాయక్, కుశాల్‌నాయక్, భూక్య బాలాజి, మల్సూర్, హతిరాం, జైల్‌సింగ్‌నాయక్, బాలునాయక్, బుల్లి, లక్కి,పద్మ, సుశీల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన జతిన్

చిన్నగూడూరు,మే24,ప్రభాతవార్త:



ఇటీవల విడుదలైన టిఎస్ఆర్‌జెసి ఫలితాల్లో చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన పత్తిపాక జతిన్ రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా నేడు విడుదలైన పాలిటెక్నిక్ ఫలితాల్లో అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రంలో 123వ ర్యాంకు సాధించాడు. ఇటీవల విడుదలైన పదొవతరగతి ఫలితాల్లో 577మార్కులు సాధించాడు. చిన్ననాటి నుండి ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఎదిగిన తన తండ్రి పత్తిపాక నరేష్ మార్గదర్శకత్వాన్ని అలవర్చుకొని కష్టపడి ప్రభుత్వ హాస్టల్లో చదువుకుంటూ ప్రతిభావంతునిగా నిలిచాడు. దీంతో మండల ప్రజలు జతిన్‌ను అభినందిస్తున్నారు.

## ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు అఖిలపక్షం కృతజ్ఞతలు

గార్ల, మే24 ప్రభాతవార్త:

గతకొన్ని నెలలుగా గార్లమండల ప్రజలు డోర్నకల్ మీదుగా వెళ్ళడానికి సరియైన రహదారి మార్గం లేక అవస్థలు పడుతున్నారని మండల అఖిలపక్షం ఆద్వర్యంలో అనేక ధపాలుగా రైల్వే అధికారులకు వినతుల మేరకు ఎల్‌సి90 గల రైల్వేగేటు ద్వారా ప్రయాణించేందుకు అవకాశం కల్పించిన రైల్వే అధికారులకు మండల అఖిలపక్షం నాయకులు, మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల అఖిలపక్షం నాయకులు రైల్వే అధికారలును మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు రైల్వే మూడవలైన్ ఏర్పాటు పనుల దృష్ట్య గార్లడోర్నకల్ మద్య ఉన్న రైల్వేగేటు మూసివేయడం, మరోవైపు సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల దృష్ట్య ప్రత్యామ్నాయ రహదారి మార్గ చూపకుండా రహదారి మూసివేయడంతో గత కొన్ని నెలలుగా గార్లమండల ప్రజలు రవాణ రాకపోకలు, వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. వాహనదారులు, రవాణా సౌకర్యం సరిగా లేకపోవడంతో మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులను రైల్వే అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళడం జరిగిందని, విజ్ఞప్తులను నిర్లక్ష్యం చేయడంతో మండల అఖిలపక్షం, సామాజిక సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. రైల్వే మూడవలైను ఏర్పాటు పనులు జరుగుతున్నందున వాహనదారులు జాగ్రత్తలు వహిస్తు వెళ్ళాలని గేటుద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు సూచించినట్లు వారు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైల్వే అధికారులు డిఎన్ దినకరన్, ఏఎన్ రమేష్‌బాబు, ఐఓడబ్ల్యూ అఖిల్, ఏపిడబ్ల్యూఐ కృష్ణకుమార్, డిఆర్‌యు సిసి మెంబర్లు ఖాదర్బాబ, లచ్చిరాం నాయక్, లకు అభినందనలు తెలిపిన వారిలో మండల అఖిలపక్షం నాయకులు ఉన్నారు.



## మహిళలకు సముచిత స్థానం

నర్సింహులపేట,మే 24, ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని డోర్నకల్ నియోజకవర్గ భాజాపా ఇన్చార్జి భూక్యా సంగీత నాయక్ అన్నారు.శనివారం ఆమె ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ .. తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టివ్ చైర్ పర్సన్ గా భాజాపా జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు కేటాయించడం పట్ల తెలంగాణ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.కష్టపడి పనిచేస్తే పార్టీలో ప్రతి మహిళకు సమచిత స్థానం లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నర్సింహులపేట,మే 24, ప్రభాతవార్త

తడిసిన,మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల జాప్యంతోనే ధాన్యం తడిసిపోయిందని చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ ముంగిమడుగు డైరెక్టర్ రావణబోయిన సైదులు డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని ముంగిమడుగు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతూ పలువురు రైతులు విలేకరులతో మాట్లాడారు.. గత నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోసిన కూడా కాంటాలు చేయలేదని వాతావరణ పరిస్థితులతో రైతులు అయోమయానికి గురవుతున్నారని ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు మంద నరేందర్ రెడ్డి,గులోత్ నరేష్,రావణబోయిన సైదులు, నిమ్మరబోయిన కరుణాకర్,కట్ల వెంకన్న,గూగులోత్ లచ్చు పలువురు రైతులు డిమాండ్ చేశారు.



# రాజీవ్ ఎత్తిపోతలను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలి

## 5 వేల ఎకరాలకు అందనున్న నీరు

## మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్ ని ప్రారంభించటం జరిగిందని 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పంపు హౌస్ దెబ్బ తినదని తెలిపారు.ఎంత పెద్ద వరద ఉదృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా ఉండేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ నిర్మించటం జరుగుతుందని దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3129 ఎకరాలు, కోదాడ మండలం లోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్ర కరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. పాలేరు



రిజర్వాయర్ కి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు,అలాగే మున్నేరు నీరు ని పాలేరు కి తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు.శాంతి నగర్ లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరొక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు. రైతులకి పైపులు భూమికింద నుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని, ఎత్తి పోతల పథకానికి, చెక్ డ్యామ్ కి రాజకీయాలకి తావు లేకుండా రైతులు సహకరించాలని మనం అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకం నిర్మించుకుందాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డివో సూర్యనారాయణ, తహసీల్దార్ హిమబిందు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము లు, పంచామృత అభిషేకములు, అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, హోమములు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచ చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)మాతృత్వం అనేది ఒక వరం, ఆడ మగ అనేది తేడా లేకుండా ఆడ శిశువు మనుగడకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆడ మగ అనేది తేడా లేదు, తల్లిదండ్రులు అపోహలు వీడాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్త్రీ గర్భంలో ఉన్నది ఆడ లేదా మగ శిశువు అనేది తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఆడ శిశువు భ్రూణ హత్యలకు పాల్పడం అత్యంత నేరం, ఇలాంటి వాటికి పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తూ ప్రాణ రక్షకులుగా ఉండాల్సిన ఆర్.ఎం.పి లు వారి బాధ్యత మరవద్దు, లింగ నిర్ధారణ కు ప్రోత్సహించవద్దు, ఆడ శిశు భ్రూణ హత్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి అని తెలిపారు.పోలీసు శాఖ ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేసి నిఘా పెంచాం, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, హాస్పటల్ వైద్యులు ఇలాంటివి చేయవద్దు అని కోరారు. ఇలాంటి పరీక్షలు నిర్వహించిన, ప్రోత్సహించిన, సహకరించిన అలాంటి వారి అందరిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రీనేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టం నూతన చట్టాల ప్రకారం అత్యంత కఠిన శిక్షలు ఉంటాయి అని హెచ్చరించారు. 10 సంవత్సరాల పైబడి కఠిన జైలు శిక్ష, జరిమానా ఉంటుంది అన్నారు. ఇలాంటి వాటిపై స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# చంద్రబాబును కలిసిన కోడే వాసు.

.మోతె మే24 ప్రభాతవార్త.



తెలంగాణ తెలుగుదేశంరాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ ప్రధాన కార్యదర్శి కోడె వాసు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాజధాని అమరావతి సీఎంఒ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో పార్టీ పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బాబు కోరారు.

# నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

, మే 24 ప్రభాతవార్త;



నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతంచేయాలనిఅధికారులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకం పై భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగుల ఆర్థిక ప్రగతిని పెంపొందించే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలన్నారు.ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఈ బి సి నిరుద్యోగుల కుటుంబాల జీవన ప్రగతి రాణించే విధంగా రాజీవ్ యువ వికాస పథకం క్రింద యూనిట్లను నెలకొల్పుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.అన్ని కుటుంబాలకు సమన్యాయం జరిగే విధంగా పారదర్శకతతో చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్ల ఎంపిక విధానం అవగాహనతో జరగాలన్నారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాస పథకం నిలవాలని, సాధికారిత సాధించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి డిఆర్ డిపిడి నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

తుంగతుర్తి. మే 24.ప్రభాతవా౦

నేషనల్ హెరాల్డ్ కేసులో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరెట్ నిందుతినిగా చేర్చినందున ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలనీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆ పదవిలో ఉండడం వలన దర్యాప్తు చేయడం ఇబ్బందిగా ఉంటది కావున వెంటనే రాజీనామా చేసి దర్యాప్తు సక్రమంగా జరిగేందుకు సహకరించాలనీ అన్నారు. ఇప్పటికే ఓటు కు నోటు కేసు లో బెయిలు పై ఉన్నటువంటి వ్యక్తి కాబట్టి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇలాంటి ఆరోపణలు యడ్యూరప్ప కర్ణాటక ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడు వస్తే అన్ని రాజకీయ పార్టీలు రాజీనామా కోరినాయి. ఇప్పుడు కూడా అన్ని రాజకీయ పార్టీలు కూడా డిమాండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని వెంకన్న.. షేక్ జూనీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలి

మిర్యాలగూడ. మే 24 ప్రభాతవార్త:

ఎద,మధ్యతరగతి పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే ధ్యేయంగా అంకితభావంతో ఉపాధ్యాయులు కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలలోని ఉపాధ్యాయులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ ముగింపుకార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత అత్యున్నత విలువలతో పూజించే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అందులో భాగంగానే సామాజిక దృక్పథంతో సమాజ నిర్మాతలని ఉపాధ్యాయులు ఆ బాధ్యతను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలన్నారు. వచ్చేనెల 1 నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు బడి ఈడు గల పిల్లలందరి ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేసి తాము అందిస్తున్న నాణ్యమైన, మెరుగైన విద్యను వాటి వల్ల వచ్చే ఫలితాలను వివరించాలన్నారు. బడిబాట కార్యక్రమం పై విస్తృత స్థాయిలో ప్రచార నిర్వహించి నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు ఎక్కువ స్థాయిలో చేయించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం రోజు సన్మానిస్తానన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారి సమస్యలను దశల వారి గా పరిష్కరిస్తుందన్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్స్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, వరలక్ష్మి ్మ, బాలునాయక్ తదితరులున్నారు.



# నిబంధనల పేరుతో భాషల పట్ల ఏకపక్ష ధోరణి విడనాడాలి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

నిబంధనల పేరుతో భాషల పట్ల ఏకపక్ష ధోరణి విడనాడాలని డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు అన్నారు. శనివారం

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కే అరుణ ప్రియ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుజిసి నిబంధనల పేరుతో ఉన్నత విద్యా మండలి డిగ్రీ స్థాయిలో తెలుగు భాష పట్ల వివక్షతను విడనాడాలి అని తెలియజేశారు. ఇప్పటివరకు డిగ్రీ విద్యార్థులకు తెలుగు 20 క్రెడిట్ ఉండగా యూజీసీ నిబంధనల పేరుతో 12 క్రెడిట్లకు తగ్గించడం సరికాదు. దీనివల్ల విద్యార్థులు తర్వాత స్థాయి పీజీలో అడ్మిషన్ పొందడానికి అర్హత సాధించలేరు. అంతేకాకుండా వివిధ కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పీజీ అడ్మిషన్ పొందుటకు మరియు వివిధ కేంద్రీయ విద్యాలయాల్లో ఉపాధ్యాయులుగా అర్హత పొందుటకు ఇది ఆటంకంగా మారబోతుంది అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ అంజి రెడ్డి గారు మాట్లాడుతూ భాషల స్థాయిని తగ్గించడం వల్ల విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ నైపుణ్యం తగ్గిపోతుందని ఆయన ఆందోళన చెందారు. విద్యార్థులు ప్రతిభ ఎంత ఉన్న భావవ్యక్తీకరణ సామర్థం లేకపోతే అది వృధా అని తెలియజేశారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్థానిక భాషలకు ప్రాధాన్యత ఇస్తూ సాంకేతిక విద్యను కూడా మాతృభాషలోనే బోధించాలి అనే నిబంధన తీసుకొస్తున్న సమయంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి భాషల యొక్క ప్రాధాన్యాన్ని తగ్గించడం శోచనీయం. పాలకులకు భాష పట్ల చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఇలాంటి అనర్థాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యా మండలి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తెలుగు భాష ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం ఆనంద్ వ్యవహరించగా విశ్వవిద్యాలయ స్థాయిలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు పాల్గొని ఉన్నత విద్యా మండలి నిర్ణయాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరిగింది. అనంతరం అధ్యాపకులు కొన్ని తీర్మానాలు చేసి వారి అభిప్రాయాలను మెమొరండం రూపంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ కు అందజేశారు.

# నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవము

*నార్కట్‌పల్లి నభాతవార్త మే 24*

ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ. గురు శుక్ర శని భ్యశ్చ రాహవే కేతవే నమః

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ట బహుళ చవితి మే 31 శుక్రవారం ఉదయం పునర్వసు నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశం నందు కమలాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయము నందు ఆదిత్యాది నవగ్రహ దేవత యంత్ర మూర్తి ప్రతిష్ట చేయుటకు సుముహూర్తమును నిశ్చయించినందున షాపల్లి గ్రామ ప్రజలందరూ ఈ ప్రతిష్టా కార్యక్రమమునందు పాల్గొని సకల గ్రహదోషములని తొలగింప చేసుకొని నవగ్రహ దేవతా అనుగ్రహమును పొందాలని ఆలయ అర్చకులు కారంపూడి లక్ష్మీ నర్సింహ్మాచారి తెలిపారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బుధవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాసన, దీక్ష ధారణ, అఖండ దీపస్థాపన, వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక, చతుష్షష్టి యోగిని, సర్వతోభద్ర మండప దేవతా ఆవాహన, సాయంత్రం నాలుగు గంటలకు నవగ్రహ జపాలు అగ్ని ప్రతిష్టాపన, వాస్తు పర్యగ్నికరణ, యాగ మండప దేవత హోమాలు, 6 గంటలకి జలాధివాసము, పంచగవ్య అధివాసము నీరాజనం, మంత్రపుష్పాలు తీర్థ ప్రసాద వితరణ. రెండవ రోజు ఉదయం ప్రాతఃకాలార్చన, యాగమండప దేవతా హోమాలు, నవగ్రహ దేవతా మూల మంత్ర హోమాలు, సాయంత్రం 4:00 గంటలకి సాయంకాల పూజార్చనలు. 6:00 గంటలకి ధాన్యాధివాస , పుష్పాదివాస , శయ్యాధివాసములు, నిరాధన మంత్ర పుష్పాలు తీర్థ ప్రసాద వితరణ. మూడవరోజు ఉదయం ఆరు గంటలకి ప్రాతః కాలార్చన, గర్తన్యాస, రత్నన్యాస, బీజన్యాస, 08:14 నీలకు యంత్ర స్థాపన తదుపరి విగ్రహ ప్రతిష్టాపన, కళాన్యాస హోమాలు ప్రాణ ప్రతిష్టాపన కుంభా వాహన, శాంతి పౌష్టిక హోమ సహిత బలి ప్రధానం, పూర్ణాహుతి, కలశోద్వాసన స్వామివార్లకి కలశజల మార్జన నీరాజనం మంత్రపుష్పాదులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నందున భక్తులందరూ ప్రతిష్టకా కార్యక్రమములో పాల్గొని ఆదిత్యాదినవగ్రహ దేవత అనుగ్రహమునకు పాత్రులు కాగలరని అర్చకులు, ఉత్సవ నిర్వాహకులు మని చేశారు.

# ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోండి

## పదేళ్ళలో పాతిక గృహాలు కూడా మంజూరు చేయలేదు...-స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి...



*తల్లాడ, మే 24, ప్రభాతవార్త*

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ళలో పట్టుమని పాతిక గృహాలు మంజూరు చేయలేదని, ఏడాదిన్నర కాలంలో తల్లాడ మండలానికి 550 గృహాలు మంజూరు చేశామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెల్లడించారు. శనివారం స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో ఇందిరమ్మ గృహాల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన అనంతరం కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్రగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుండగా చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్ళు అధికారంలో ఉండి, నియోజకవర్గంలో పక్కా గృహాలు మంజూరులో పూర్తిగా వైఫల్యం చెందారని, మొదటి దఫా, 3500 గృహాలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు ఏ విధంగా సహకారం అందించారో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరిన్ని పథకాలు ప్రజలకు చేరువవుతాయని, ప్రతిపక్షాలను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ సందర్భంగా మంజూరైన లబ్దిదారులతో ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ శివ ప్రసాద్, తహాశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, దుండేటి వీరారెడ్డి, తూము వీరభద్రరావు, గుర్రం శ్రీను, రాయల రాము, అడపా అనిల్ చౌదరి, తుమ్మలపల్లి రమేష్, కటికి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిరామాలయంలో ప్రత్యేక పూజలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 24*

హైద్రాబాద్ గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కరా చారి శిరీష దంపతులు మండలంలోని మాంద్ర కక్కిరేణి శివారులో కొలువై ఉన్న అనంత స్వర్ణగిరిపట్టాభి సీతరాముల వారికి కుటుంబ సమేతంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహ వాచనం, పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలు, అష్టోత్తర శతనామావళి పూజ, అర్చనలు, సుదర్శన హోమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి బాగ్యమ్మ దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, పౌరోహితులు నరసింహచార్యులు, వట్టిమర్తి శ్రీ వే ణుగోపాలస్వామి ఆలయ అర్చకులు అక్కినపల్లి భీష్మాచార్యులు, చిట్యాల గాంది గుడిఅర్చకులు చోల్లేటి పవణ్ కుమార్, మూసోజు నవీన్ శర్మ ,కొత్తపేట నరేష్ ,వెంకటేశ్వర శర్మ ,లక్ష్మణస్వామి, దండంపల్లి మధు శైలజ ,నర్సింహ్మా నాగమణి ,బండ వెంకట్ రెడ్డి, పెరక శ్రీకాంత్, ప్రజ్ఞాపురం సత్తయ్య ,యాట వెంకన్న తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాలవిరమణకు బయలుదేరిన హనుమాన్ స్వాములు



*గుండాల, మే 24 ప్రభాతవార్త :*

గత 41 రోజులుగా హనుమాన్ మాల ధరించిన హనుమాన్ స్వాములు మాల విరమణకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రానికి బయలుదేరారు .మండలంలోని మరిపడగ గ్రామంలోని శ్రీ యోగానంద లక్షి ్మ నరసింహ స్వామి ఆలయంలో గత నలభై ఒక్క రోజులుగా హనుమాన్ మాల ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి సింధూర వేసి ఆలయంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలపూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులుశంకరచారీ ,రామాచారి ,హనుమాన్ మాలధార స్వాములు గురుస్వామి బండారిసుభాష్ ,మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ స్వామి, శ్యామల ఉప్పలయ్య ,సింగారంసొమ్మల్లు ,ఉడుత యాకన్నా, తేరాల మహేందర్, పసునూరి సోమనారాయణ ,రెడ్డి రాజులక్రాంతి, వంగరి సత్తిష్ ,లింగంపల్లి పరుశరాములు, గూడెపు తేజ, పరుశరాములు ,లింగంపల్లి మహేష్, జేరిపోతుల వెంకటేష్, నరసింహులు, మనీ. మధు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు గొప్ప వరం



*భువనగిరి, మే 24 ప్రభాతవార్త:*

సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు గొప్ప వరం లాంటిదని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు శనివారం క్యాంపు కార్యాలయంలో భువనగిరి పట్టణం , మండలానికి చెందిన 13,50,000 విలువ చేసే 34 సియంఆరెఫ్ చెక్కులు) లబ్ధిధారులకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని అన్నారు. పేదల ఆరోగ్యా నికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. పేదరికంతో బాధ పడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించడం ద్వారా ప్రభుత్వంభరోసాగానిలుస్తున్న